@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
హైదరాబాద్
గురువారం 27 ఆగస్టు 2026
సంపుటి : 02
సంచిక :56
పేజీలు : 12 వెల : 5/-



వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్



- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్



- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి



## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## చినుకు జాడేది?

- రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే 14 శాతం లోటు
- ఇప్పటివరకు కురవాల్సిన వాన 53.78సెం.మీ.
- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షాలు
- 16 జిల్లాల్లో సాధారణం, 15 జిల్లాల్లో లోటు వర్షాలు
- వచ్చేనెల తొలి వారం వరకు అత్తెసరు వర్షాలే
- అక్కడక్కడా తేలికపాటి వానలకు అవకాశం: వాతావరణ శాఖ

హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్ మూడో వంతు ముగుస్తున్నా వర్షాలు మాత్రం ఆశాజనకంగా కురవడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి తక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగా అంచనాలు విడుదల చేసింది. ఈక్రమంలో సీజన్ మొదట్నుంచీ రాష్ట్రంలో అత్తెసరు వర్షాలే కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు 53.78 సెంటీమీటర్ల సగటు వర్షపాతం కురవా ల్సి ఉండగా ఇప్పటివరకు - మిగతా3లో

# అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

- ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం
- దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందంతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పారిస్ ఒలింపిక్స్‌లో కేఎన్ఎస్‌యూ అథ్లెట్లు 16 మందికి పతకాలు
- ఒప్పందం గురించి ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి



హైదరాబాద్

పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో - మిగతా3లో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# వేటేస్తారా... వదిలేస్తారా?

- మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌లో ఆసక్తికర పరిణామాలు
- డిప్యూటీ సీఎం భట్టితో కొండా మురళీ భేటీ
- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తనకేం సంబంధమన్న మురళీ
- అంతకుముందే ప్రజాభవన్‌కు వచ్చిన ఉత్తమ్, శ్రీధర్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి
- ఏది పడితే అది రాస్తే మర్యాదగా ఉండదని కొన్ని మీడియాలకు రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక..
- సాయంత్రం బెంగళూరుకు వెళ్లిన భట్టి... ఖర్గేను కలిసే చాన్స్
- అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే లోపు సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్



హైదరాబాద్

దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ ఊహించని మలుపులు తిరుగుతోంది. ఆమెపై వేటు వేయాల్సిందేనంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో శంఖంలో పోయడమే తరువాయి అనుకుంటున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసమైన ప్రజాభవన్ వేదికగా నాటకీయ ఘటనలు జరిగాయి. యాదృచ్ఛికమో ఏమో తెలియదు కానీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన మరుసటి రోజు బుధవారం భట్టి నివాసంలో కొండా మురళీ కనిపించారు. ఆయన వచ్చిన సమయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. దీంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో కనిపించింది. కొండా - మిగతా3లో




## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

# వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

- దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు
- కొత్త పింఛనుదారులకు వచ్చే నెల నుంచి ఎంపిక ప్రక్రియ
- పింఛను దరఖాస్తులకు ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు
- ఇప్పటికే అర్జీలు పెట్టిన 3,00,000 మంది



హైదరాబాద్

తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పింఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెంబరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారుమూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల్లోని దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించింది. కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ - మిగతా3లో

# ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

భారత్‌లోని వివిధ జాతి, మత వర్గాలపై వివక్ష, హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన ఓ కమిటీ చేసిన వ్యాఖ్యల్ని భారత ప్రభుత్వం ఖండించింది. ఐరాసకు చెందిన కమిటీ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ రేషియల్ డిస్క్రిమినేషన్ చేసిన ఆరోపణల్ని పూర్తి స్థాయిలో తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. ఐరాస కమిటీ తన నివేదికలో భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగలు , షెడ్యూల్డ్ కులాలు , రోహింగ్యా శరణార్థులు ముఖ్యంగా పౌరసత్వం లేని వ్యక్తులపై పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుతన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌లో హేట్ స్పీచ్, హేట్ క్రైమ్‌కు (ద్వేషపూరిత నేరాలు) పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. బెంగాలీ మాట్లాడే ముస్లింలపై ఘటనలు పెరిగాయని పేర్కొంటూ, వాటికి బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.



అయితే ఇక్కడ ఐరాస కమిటీ విడుదల చేసిన రిపోర్టులోని కొన్ని అంశాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో, తప్పుడు కోణంలో రూపొందించిన కమిటీ రిపోర్టు అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ఖచీ జజు=ణ ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జాతి వివక్షను ఎదుర్కోవడంలో భారతదేశ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.'ఈ నివేదికలోని దురుద్దేశపూర్వక, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యల్ని, ఆరోపణల్ని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోంది. జాతి వివక్షకు వ్యతిరేకంగా భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంది. దానిని అణచివేసే చర్యల్లో కూడా ఎప్పటికీ వెనకడుగు వేయదు.' అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సమీక్షా సమావేశంలోనే భారతదేశం తన రాజ్యాంగ రక్షణలు, బలమైన చట్టపరమైన వ్యవస్థ, విభిన్న సంస్కృతుల సమ్మేళనం, వెనుకబడిన వర్గాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని స్పష్టంగా వివరించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు.

**కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!**

ఇదే సమయంలో సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా నేతృత్వంలోని భారత ఉమ్మడి మంత్రిత్వ శాఖల ప్రతినిధి బృందం ఇదివరకే ఈ ఆధారాల్లేని ఆరోపణలు, కమిటీ పరిధి దాటి చేసిన వ్యాఖ్యల్ని తిరస్కరించిందని ఆయన గుర్తుచేశారు. ఖచీ జజు=ణ సమీక్ష ఆగస్ట్ 11, 12 తేదీల్లో జెనీవాలో జరిగింది. ఇందులో భారత్ సమర్పించిన 12వ, 21వ సంయుక్త నివేదికల్ని పరిశీలించారు. ఈ నివేదికల్ని భారత్ 2023లో జజు=ణ కు సమర్పించింది. ఆ సమీక్షలో జాతి వివక్ష నిర్మూలనకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందం అమలుకు సంబంధించిన పరిపాలనా చర్యలు, అణగారిన వర్గాల్లో సాధించిన పురోగతి, పక్షపాతం ఎదుర్కొనేందుకు చేపట్టిన విధానపర చర్యలు వంటి అంశాలు చర్చించారు.

జెనీవాలోని భారత శాశ్వత మిషన్ ప్రకారం- భారత ప్రతినిధి బృందం దేశంలోని రాజ్యాంగ, చట్టపరమైన రక్షణలు, సానుకూల చర్యలు, ప్రజాస్వామ్య జవాబుదారీ తనం, న్యాయపరమైన పరిష్కారాలు, వైవిధ్యం వంటి విధానాల్ని వివరించింది. అణగారిన వర్గాల కోసం నిరంతరం కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి చర్యల్ని కూడా భారత్ ప్రస్తావించింది. దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా భారత్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని భారత ప్రతినిధి బృందం పేర్కొంది. ఇక త్వరలోనే ఐరాస కమిటీ నివేదికలోని పరిశీలనలపై భారత్ నిర్దిష్ట విధానం ప్రకారం అధికారికంగా, సరైన సమాధానం ఇస్తుందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఖచీ జజు=ణ అనేది ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ కన్వెన్షన్ (×జజు=ణ) అమలును పర్యవేక్షించే 18 మంది స్వతంత్ర నిపుణుల కమిటీ. 1960ల నాటి నుంచే భారతదేశం ఈ కన్వెన్షన్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అయితే జజు=ణ ఇచ్చే సూచనలు, సిఫార్సులు కేవలం సలహాల రూపంలోనే ఉంటాయి.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

దేశంలోని 7 ప్రధాన రైల్వే మార్గాలను ఫోర్- ట్రాక్‌గా (నాలుగు లైన్లు) విస్తరిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. దాదాపు 11 వేల కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. సరకు రవాణా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడం, వేగవంతం చేయడం కూడా ఈ భారతీయ రైల్వే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ 7 హై డెన్సిటీ మార్గాలు మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో కేవలం 16 శాతంగానే ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో ఈ మార్గాల వాటానే సుమారు 41 శాతంగా ఉందని అశ్విని వైష్ణవ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. దీంతో ఈ మార్గాల్లో సామర్థ్యాన్ని పెంచడం భారతీయ రైల్వేలకు అత్యంత కీలకంగా మారింది. అందుకే వీటిని ప్రాధాన్యత క్రమంలో విస్తరిస్తున్నట్లు, ఈ రద్దీ ఎక్కువగా ఉండే 7 కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఈ రద్దీ రూట్లలో దిల్లీ- హావ్?డా, ముంబయి- దిల్లీ, హావ్?డా- చెన్నై వంటి కీలక నగరాలు ఉన్నాయి.



**7 హై డెన్సిటీ రైల్వే రూట్లు ఇవే**

దేశంలోని ప్రధాన నగరాలు, ప్రాంతాల్ని అనుసంధానించే ఈ 7 కారిడార్లలో ట్రాక్స్ విస్తరణ వేగంగా జరగనుంది. ఆ 7 ప్రధాన రూట్లు ఇవే!

దిల్లీ- హావ్‌డా
హావ్‌డా- చెన్నై
చెన్నై- ముంబయి
ముంబయి- దిల్లీ
దిల్లీ- చెన్నై
ముంబయి- హావ్‌డా
దిల్లీ- గువాహటి

ఈ మార్గాలు దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, నగరాలు, పారిశ్రామిక ప్రాంతాల్ని అనుసంధానిస్తున్నాయి. దీంతో వీటిపై ప్రయాణికుల రైళ్లతో పాటు సరుకు రవాణా రైళ్ల ట్రాఫిక్ కూడా అధికంగా ఉంటుంది. ఇక ఈ ప్రధాన రైల్వే మార్గాల్లో అదనపు ట్రాక్స్ అందుబాటులోకి వస్తే రైళ్లను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉన్న ట్రాక్స్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు, ప్రయాణికులు అలాగే సరుకు రవాణా రైళ్లను మరింత సమర్థవంతంగా నడిపించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రైలు ప్రయాణాలకు రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, వచ్చినా ఎదుర్కొనేందుకు ఈ విస్తరణ ఉపయోగపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. హై డెన్సిటీ మార్గాల విస్తరణ కేవలం రైళ్ల సంఖ్యను పెంచడానికి మాత్రమే కాకుండా, దేశ రవాణా వ్యవస్థలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే విస్తృత ప్రణాళికలో భాగమని వైష్ణవ్ తెలిపారు. రైలు రవాణా ద్వారా రవాణా ఖర్చుల్ని తగ్గించడం, సరుకు తరలింపును వేగవంతం చేయడం, ప్రయాణికుల రద్దీని నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని రైల్వే శాఖ కూడా పేర్కొంది.

**హై డెన్సిటీ మార్గాల్లో 'కవచ్' విస్తరణ**

ఇదిలా ఉండగా, దేశంలోని కీలక రైలు మార్గాల్లో భద్రతను పెంచేందుకు స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్ 4.ా.' అమలును కూడా విస్తరిస్తున్నారు. 2026, జులై 22న లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం- దిల్లీ- ముంబయి, దిల్లీ- హావ్?డా రైలు కారిడార్లలో కలిపి 2490 రూట్ కిలోమీటర్లకు కవచ్ 4.ా. విస్తరించింది. కవచ్ 4.ా. లో రైలు కచ్చితమైన లొకేషన్ వివరాలు తెలుస్తాయి. ఇంకా పెద్ద రైల్వే యార్డుల్లో సిగ్నల్ సమాచారాన్ని మరింత మెరుగ్గా అందించడం, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ద్వారా స్టేషన్- టు- స్టేషన్ కమ్యూనికేషన్ సులభతరం అవడం వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ వ్యవస్థను ఇప్పటికే ఉన్న ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌తో నేరుగా అనుసంధానం చేయొచ్చని వెల్లడించారు. మొత్తంగా ఇలా నాలుగు లైన్ల విస్తరణతో పాటు కవచ్ వంటి భద్రతా వ్యవస్థల అమలు ద్వారా దేశంలోని అత్యంత రద్దీ రైలు మార్గాల్ని అధిక సామర్థ్యం, మెరుగైన భద్రత, తక్కువ రవాణా ఖర్చులతో కూడిన రైల్వే నెట్‌వర్క్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా 2 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

## సర్కార్ బడి బాలికల స్టార్టప్ కంపెనీ- రూ.1లక్ష పెట్టుబడితో హెయిర్ ఆయిల్ బిజినెస్

బడిలో ఉపాధ్యాయుడు ఇచ్చిన చిన్న ఛాలెంజ్, తల్లి ఇంట్లో తయారుచేసే ఆయుర్వేద కేశ తైలం (హెర్బల్ హెయిర్ ఆయిల్) ఈ రెండూ కలిసి నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులను చిన్న వయసులోనే మహిళా పారిశ్రామికవేత్తలుగా మార్చేశాయి. హరియాణా యమునానగర్ జిల్లా లహర్‌పుర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 నుంచి 17 సంవత్సరాల వయసున్న నలుగురు బాలికలు సియా, రేణుక, నాన్సీ, దివ్య చదువుకుంటూనే సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. హర్వేల్ అనే స్టార్టప్ ప్రారంభించి ఇదే బ్రాండ్ పేరుతో హెర్బల్ హెయిర్ ఆయిల్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఏకంగా ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలకు కూడా తమ ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తున్నారు. చదువుతో పాటు రోజూ సుమా గంట సమయం తమ స్టార్టప్ కోసం కేటాయిస్తున్నారు.

**వీరి ప్రయాణం ఎలా మొదలైందంటే?**

2025 నవంబర్‌లో ఈ విద్యార్థినుల ప్రయాణం మొదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనల్ని ప్రోత్సహించడానికి ఉపాధ్యాయుడు కన్వల్ జీత్ 'కుశాల్ బిజినెస్ ఛాలెంజ్' గురించి వివరించారు. అప్పుడే చిన్న పిల్లల్లో కూడా జుట్టు తెల్లబడటం వంటి సమస్యలు ఎక్కువగా ఉండటాన్ని గమనించిన విద్యార్థిని సియా- తన తల్లి రీనా దేవి ఇంట్లో తయారుచేసే మూలికా నూనె (హెర్బల్ ఆయిల్) గురించి ప్రస్తావించింది. నేచురల్ ఆయిల్‌కు మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని భావించిన ఆ టీచర్, ఆ హోమ్ రెమెడీని బ్రాండెడ్ ప్రొడక్ట్‌గా మార్చమని ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే సహజమైన హెయిర్ ఆయిల్ తయారు చేయాలనే ఆలోచనతో నలుగురు బాలికలు కలిసి ప్రొడక్ట్‌ను అభివృద్ధి చేశారు. వినియోగదారుల నుంచి కూడా మంచి స్పందన రావడంతో తర్వాత హెర్బల్ షాంపూ, హెయిర్ సీరమ్‌ను కూడా తమ ప్రొడక్ట్స్ జాబితాలో చేర్చారు. ప్రస్తుతం హెర్బల్ హెన్నాను కూడా తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**పోటీల్లో సత్తా చాటి రూ. 1 లక్ష గెల్చుకున్నారు!**

కుశాల్ బిజినెస్ ఛాలెంజ్‌లో ఈ హర్వేల్ ఆయిల్ టీమ్- స్కూల్, బ్లాక్, జిల్లా స్థాయిల్లో మొదటి స్థానాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయిలో కూడా టాప్- 10 లో నిలిచింది. ఈ క్రమంలో ఆ బాలికలకు మొత్తం రూ. 1 లక్ష ప్రైజ్‌మనీ లభించింది. రేణుక తెలిపిన వివరాల ప్రకారం- జిల్లా స్థాయిలో రూ. 25 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 75 వేలు వచ్చాయి. ఈ మొత్తాన్ని ఎవరికి వారు ఖర్చు చేయకుండా వ్యాపారంలోనే పెట్టుబడి పెట్టారు. మొదట ఇంట్లోనే ఉత్పత్తులు తయారు చేసి ప్యాక్ చేసేవారు. అమ్మకాలు పెరగడంతో ఇప్పుడు ఒక షాప్‌ను అద్దెకు తీసుకొని అక్కడి నుంచి ప్రొడక్ట్స్ తయారీ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

**గ్రామాల్లో ప్రచారం- సోషల్ మీడియాలో మార్కెటింగ్**

ప్రారంభంలో ఈ బాలికలకు తమ ప్రొడక్ట్స్‌ను విక్రయించడం అంత సాఫీగా ఏం సాగలేదు. నాన్సీతో పాటు టీమ్ సభ్యులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి హెర్బల్ ఉత్పత్తుల తయారీ విధానం, అందులో ఉపయోగించే పదార్థాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత స్థానిక చిన్న దుకాణాలను సంప్రదించి తమ ఉత్పత్తుల్ని విక్రయించడం ప్రారంభించారు. క్రమంగా కస్టమర్ల నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో హర్వేల్ ఉత్పత్తులకు గుర్తింపు పెరుగుతూ వచ్చింది. బాలికలు సోషల్ మీడియాలో హర్వేల్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజీని కూడా క్రియేట్ చేశారు. ఇక్కడ ప్రొడక్ట్స్ ఫొటోలు, వివరాలు, కస్టమర్ల అభిప్రాయాల్ని పంచుకోవడం ద్వారా కొత్త వినియోగదారుల్ని ఆకర్షిస్తున్నారు. హర్వేల్ ఉత్పత్తులకు విదేశాల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఒక కస్టమర్ ఈ హర్వేల్ ప్రొడక్ట్‌ను ఆస్ట్రేలియాలో ఉన్న తన బంధువులకు పంపించారు. అక్కడ కూడా ఈ హెయిర్ ఆయిల్‌కు వస్తున్న స్పందనతో బాలికలపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా ఇటలీ నుంచి కూడా ఆర్డర్ వచ్చినట్లు సియా తెలిపింది. 2025 నవంబరులో తమ వ్యాపారం ప్రారంభమైనప్పటి నుంచి హర్వేల్ ద్వారా దాదాపు రూ. 1 లక్ష ఆదాయం వచ్చిందని దివ్య చెప్పింది. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆర్డర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయని పేర్కొంది. సియా తల్లి రీనా దేవి కూడా వారి సక్సెస్ గురించి మాట్లాడారు. 'నేనేదో ఇంటి అవసరాల కోసం, ఇరుగు పొరుగు వారి కోసం మాత్రమే ఈ నూనెను చేసేదాన్ని. నా కూతురు, ఆమె స్నేహితులు ఈ చిట్కాను పెద్ద బిజినెస్ ఐడియాగా మార్చి విజయం సాధించడం నాకెంతో గర్వకారణంగా ఉంది.' అని సంతోషం వ్యక్తం చేశారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ



పొరుగుదేశం నేపాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించాయి. టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరగడంతో భారీ నష్టం సంభవించింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు నీట మునిగాయి. కీలక మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు వరద ప్రభావానికి గురయ్యాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన అన్ని సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**నేపాల్ ప్రధానికి మోదీ ఫోన్**

భారీ వరదల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో నేపాల్ ప్రజలకు భారతీయులంతా అండగా ఉంటారని మోదీ హామీ ఇచ్చారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సహాయక చర్యలు, సహాయ బృందాల సమన్వయంపై ఇరు దేశాల బృందాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**నేపాల్‌కు భారత్ సహాయం**

వరద బాధిత నేపాల్‌కు భారత్ అత్యవసర సాయాన్ని పంపేందుకు సిద్ధమైంది. భారత వాయుసేన విమానాల ద్వారా మందులు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సామగ్రిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలలో భాగంగా ఈ సామగ్రిని పంపుతున్నారు. పరిస్థితిని బట్టి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా నేపాల్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, రక్షణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**భారత్-నేపాల్ సరిహద్దులో అప్రమత్తత**

భారీ వరదల నేపథ్యంలో భారత్ కూడా అప్రమత్తమైంది. భారత్-నేపాల్ మధ్య ఉన్న 1,751 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సశస్త్ర సీమా బల్ (ఎస్?ఎస్?బీ) తన అన్ని విభాగాలను అప్రమత్తం చేసింది. సహాయ, రక్షణ చర్యల కోసం మొత్తం 18 బృందాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఏడు బృందాలను అత్యవసర పరిస్థితుల్లో రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచారు. కోషి, నారాయణి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ అంచనాల నేపథ్యంలో ఎస్ఎస్‌బీ అప్రమత్తంగా ఉంది. నేపాల్‌లోని చిన్న నదుల్లోనూ ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. భారత్‌లోనూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని ఘఘ్రా/కర్ణాలి, మహాకాళీ నదీ వ్యవస్థలకు ఆనుకుని ఉన్న సున్నిత ప్రాంతాలపై నిఘా పెంచారు. వరద పరిస్థితులు, నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**గల్లంతైన వారిలో భారతీయులు**

భారీ వరదల తర్వాత నేపాల్‌లో దాదాపు 400 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వీరిలో 105 మంది భారతీయులు, 37 మంది ఎన్ఆర్ఐలు ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా టిబెట్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న రసువా జిల్లాలో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. గ్రామాలు, రహదారులు, ఇతర కీలక మౌలిక వసతులు దెబ్బతినడంతో సహాయక చర్యలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు గాలింపు, సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

**స్పందించిన కాంగ్రెస్**

ఇదిలా ఉండగా, నేపాల్ వరదల వల్ల జరిగిన ప్రాణనష్టం, విధ్వంసపై కాంగ్రెస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి సాధ్యమైనంత మానవతా సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. వరదల్లో గల్లంతైన భారతీయులను గుర్తించి, వారి కుటుంబాలకు సహాయం అందించాలని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!



ఇరాన్ కరెన్సీ రియాల్ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫ్రీ మార్కెట్‌లో ఒక అమెరికా డాలర్ విలువ ఏకంగా 2 మిలియన్ల (20 లక్షల) ఇరానియన్ రియాల్స్‌కు చేరింది. అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ పరిణామాలతో సుమారు 9.2 కోట్ల జనాభా ఉన్న ఆ దేశంలో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అల్ జజీరా ప్రచురించిన ఒక కథనం ప్రకారం, దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్జాతీయ ఆంక్షలు, ముఖ్యంగా అణు కార్యక్రమంపై విధించిన ఆంక్షలు ఇప్పటికే ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి. దీనికి తోడు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆ కథనం పేర్కొంది. కరెన్సీ విలువ పడిపోవడంతో దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ఈ కరెన్సీ పతనం సామాన్యుడి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యుద్ధానికి ముందు 2 మిలియన్ల రియాల్స్‌కు దాదాపు 4 కిలోల టమాటాలు, అర కిలో చికెన్, లీటర్ వంట నూనె వచ్చేవి. కానీ ఇప్పుడు అవే డబ్బులకు వాటిలో సగం కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టమాటాల ధర 71 శాతం, చికెన్ ధర 74 శాతం, వంట నూనె ధర 177 శాతం పెరిగాయి. నిత్యావసరాలకే ఈ పరిస్థితి ఉంటే, మందుల ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, ఇన్సులిన్ ధర 642 శాతం పెరిగింది. ధరల పెరుగుదలతో ప్రజలు మాంసం, చికెన్, కొత్త బట్టలు వంటివి కొనడం పూర్తిగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ కనీస వేతనం నెలకు సుమారు 166 మిలియన్ రియాల్స్ (దాదాపు 82 డాలర్లు) ఉండగా, ఖర్చులు మాత్రం ఆకాశాన్నంటాయి. టెహరాన్‌లోని ఒక రిటైల్ వ్యాపారి తన అమ్మకాలు 40 శాతం పడిపోయాయని, చాలా వ్యాపారాలు మూతపడే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ఆంక్షలు, యుద్ధం వల్ల దెబ్బతిన్న ఉత్పత్తి, అమెరికా నౌకాదళ దిగ్బంధనం, అంతర్జాతీయ మార్కెట్లకు దూరం కావడం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. నెల జీతంతో నెల రోజుల అవసరాలు ఎంతవరకు తీరుతాయన్నదే ఇప్పుడు ఇరాన్ ప్రజల ముందున్న అతిపెద్ద ప్రశ్నగా మారింది. కాగా, ఇరాన్‌లో పెద్ద సంఖ్యలను సులభంగా చెప్పేందుకు 10 రియాల్స్‌ను ఒక "టోమన్"గా వ్యవహరిస్తుంటారు.

# వేటేస్తారా... వదిలేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

ఎపిసోడ్‌ను కోల్డ్‌స్టోరేజీలో పెట్టే దిశలో పరిణామాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే సురేఖ కుటుంబంతో మాట్లాడే బాధ్యతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భట్టికి అప్పగించారని, అందులో భాగంగానే మురళీని కలిశారని అంటున్నారు.

**కలిసి వచ్చారా..?**

మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, అసమ్మతికి మారుపేరైన రాజగోపాల్‌రెడ్డి ప్రజాభవన్‌లో ఉన్న సమయంలోనే మురళీ కూడా రావడం అత్యంత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, గ్లోబల్ సమ్మిట్‌పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కోసం ఉత్తమ్, శ్రీధర్‌బాబు వచ్చారని, తన నియోజకవర్గ పనుల కోసం రాజగోపాల్‌రెడ్డి వచ్చారే తప్ప ముందస్తు సమాచారం ప్రకారం రాలేదని ప్రజాభవన్ వర్గాలు తెలిపాయి. కానీ, మురళీని కలిసేందుకు భట్టి సమ్మతించడం, సీఎంతో ఆయన ఎప్పటికప్పుడు మాట్లాడుతుండటం, సాయంత్రానికి హడావిడిగా బెంగళూరుకు బయలుదేరి వెళ్లడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ వ్యక్తమవుతోంది. భట్టి భుజంపై తుపాకీ పెట్టి సురేఖ కుటుంబాన్ని కాల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా లేదంటే తొందరపడద్దనే ధోరణితో సీఎం ఉన్నారా... లేదా సురేఖ వ్యవహారం మధ్యే మార్గంలో వెళ్తుందా అన్న చర్చ గాన్ధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. భట్టి గురువారం బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే మాత్రం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే సెపట?టంబర్ 7 నాటికే కొండా ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ పడుతుందని సమాచారం.

**మురళీ ఏమన్నారంటే...**

మురళీ, భట్టి భేటీలో ఏం జరిగిందన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం భట్టి కొంత గట్టిగానే మాట్లాడినట్టు తెలుస్తోంది. సుస్మిత చేసిన వ్యాఖ్యలు సీఎంను కించపరిచేలా, పార్టీని నష్టపరిచేలా ఉన్నాయని చెప్పినట్లు సమాచారం. అయితే, సుస్మిత మాటలతో తనకేం సంబంధమని మురళీ చెప్పినట్టు తెలిసింది. పదేపదే వివాదాలకు కారణమవడం, జిల్లా నేతలతో సమన్వయంతో వ్యవహరించలేకపోవడం, సీఎంతో ముఖాముఖి కలిసే పరిస్థితి కూడా లేకుండా చేసుకోవడం లాంటి అంశాలపై ఇద్దరూ చర్చించినట్టు సమాచారం. అనంతరం మురళీ మీడియాతో మాట్లాడుతూ.. తాను ఓ బిల్లు కోసం భట్టి దగ్గరకు వచ్చానని చెప్పారు. సుస్మిత వ్యాఖ్యల గురించి తాను భట్టితో మాట్లాడలేదని, ఆ వ్యాఖ్యలకు తనకు ఏం సంబంధమని ప్రశ్నించారు. 'అది నా బిడ్డకు సంబంధించింది. ఆమెకు 35 ఏళ్ల వయసు.. 15 ఏళ్ల పిల్లలున్నారు. వరల్డ్ చాంపియన్ అయిన కొడుకు ఉన్నాడు.

ఆమె మనోభావాలు ఆమెకు ఉండొచ్చు. ఎవరి స్వతంత్రత వారిది... ఆమెను ప్రశ్నించే హక్కు మాకు లేదు. ఆమె ప్లాన్ ఏలో భాగంగా ఏదో మాట్లాడింది. ప్లాన్ బీలో ఏం చేస్తుందో.. ఆమె మనసులో ఉన్నది మాకెలా తెలుస్తుంది. కవిత గారు పోయారు. అలానే ఎవరి నిర్ణయం వాళ్లు తీసుకుంటారు. మాకు సోనియా, రాహుల్, ప్రియాంకా గాన్ధీలపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మేం కాంగ్రెస్‌లోనే ఉంటాం' అని మురళీ వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గ విషయాలు మాట్లాడేందుకు ప్రజాభవన్‌కు వచ్చానన్నారు. తాను ఎప్పుడూ ముఖ్యమంత్రి గురించి, వ్యక్తిగతంగా ఎవరి గురించీ మాట్లాడలేదన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఏఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహించాల్సిందేనన్నారు. సురేఖ విషయంలోనూ హైకమాండ్‌దే తుది నిర్ణయమని, ఈ విషయంలో సీఎం అభిప్రాయమే తన అభిప్రాయమన్నారు.

**ఒళ్లు దగ్గర పెట్టుకో రాధాకృష్ణ: రాజగోపాల్ రెడ్డి**

రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానల్, ఆ చానల్ ఎండీ రాధాకృష్ణకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఏబీఎన్ చానల్ ఎవరికి సపోర్ట్ చేస్తోంది. కొంచెం ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉంటే మంచిది. లేదంటే మర్యాద దక్కదు. మా కెపాసిటీ ఏంటో చూపిస్తే మీ చానల్, పేపర్ ఉండవు. తెలంగాణలో నిజమైన ఉద్యమకారులు, నిజాయితీపరులు ఎంతోమంది ఉన్నారు. ఇతర పార?టల నుంచి వచ్చిన వ్యక్తులు ఉన్నతస్థాయిలో ఉండొచ్చు. అంతమాత్రాన పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడిన మాలాంటి వ్యక్తులను కించపరచొద్దు. అసలైన కాంగ్రెస్ రక్తం మాది. మా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కథనాలు రాస్తే బాగుండదని హెచ్చరిస్తున్నా. మీడియా ముసుగులో మమ్మల్ని బలహీనపర్చే విధంగా ప్రయత్నించడం మంచిది కాదు. ఎవరు చేస్తున్నారో వారికే చెబుతున్నా. కొందరు వ్యక్తుల గురించి, వారిని బలంగా చేసేందుకు నా లాంటి వారిని బలహీనులను చేయొద్దు. జాగ్రత్తగా ఉండండి... ఇలాంటి చానళ్లు, పేపర్లు 100 పెడతా. మాకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదు' అని రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు.

# విధానాలు రూపొందించిన విద్యాశాఖే ఉల్లంఘించింది

## విదేశీ పర్యటనకు టీచర్ల ఎంపికపై తీవ్ర విమర్శలు




నిబంధనలను రూపొందించిన విద్యాశాఖే వాటిని అతిక్రమించడం ఆరోపణలు, విమర్శలకు దారితీస్తోంది. విదేశాల విద్యా వ్యవస్థలను అధ్యయనం చేసే లక్ష్యంతో ఆయా దేశాలను సందర్శించే ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు, ఉదంతాలు వస్తున్నా విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. మొదటి వడతలో భాగంగా ఒక్కో దేశానికి 40 మంది చొప్పున అధికారులు, ఉపాధ్యాయులు కలిపి మొత్తం 160 మందిని నాలుగు బృందాలుగా ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం దేశాలకు పంపాల్సి ఉంది.

**ఇతర ఉపాధ్యాయులూ వెళ్లొచ్చు కదా?**

టీచర్లకు విదేశాల్లో శిక్షణ, అధ్యయనంలో భాగంగా ఇప్పటికే ఫిన్లాండ్ టూర్ పూర్తయింది. ఇటీవలే జపాన్, సింగపూర్ పర్యటనల కోసం ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అయితే ఇందులో పలువురి ఎంపికకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘించినట్లు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీని గురించి ఫిర్యాదులు చేస్తున్నా ఫలితం లేదంటూ పేర్కొంటున్నాయి. ఒకవేళ నిబంధనల్లో సడలింపు ఉన్నట్లు అధికారికంగా ప్రకటిస్తే ఆసక్తి ఉన్న ఇతర ఉపాధ్యాయులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుంది కదా? అంటూ ప్రశ్నిస్తున్నాయి.

**ప్రధాన అర్హతా ప్రమాణాలు :**

వయస్సు 55 సంవత్సరాల లోపు ఉండాలి.
కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.
ఉపాధ్యాయుడు పనిచేసే పాఠశాలలో కనీసం 100 మంది విద్యార్థులు ఉండాలి.
ఉపాధ్యాయులు లేదా అధికారులపై ఎలాంటి ఛార్జి?షీట్లు, క్రిమినల్ కేసులతో పాటు ఎటువంటి నేర ఆరోపణలపై విచారణ పెండింగ్? ఉండకూడదు.
గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు లేదా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యక్తులను ఎంపిక చేయకూడదు.

**విద్యార్థులు తక్కువగా ఉన్నా ఎంపికయ్యారు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రైమరీ స్కూల్ టీచర్ సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే ఆ పాఠశాలలో కేవలం 49 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్?జీటీ) కేటగిరీలో కేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నందున వారి పనితీరును పరిశీలన చేసిన తర్వాతే ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదే జిల్లాలో మరో పాఠశాలలో 100 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఉన్న ఉపాధ్యాయుడు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. పాఠశాలలో కనీస విద్యార్థుల సంఖ్య ఉండాలన్న నిబంధనను కచ్చితంగా అమలు చేస్తారని చాలా మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేదు.

**నైతికంగా అతని ఎంపిక సరికాదు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోనే ఓ పాఠశాల నుంచి ఒక స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. అయితే గతంలో ఇతను బోగస్ మెడికల్? బిల్లులను సమర్పించాడని విద్యాశాఖ విచారణలో తేలడంతో అతణ్ని సస్పెండ్ చేయడంతో పాటు మూడు ఇంక్రిమెంట్లు కోత పెడుతూ శిక్ష విధించారు. అతనిపై ఉన్న కేసు కోర్టులో కొట్టేశారని అధికారులు చెబుతున్నప్పటికీ ఈ ఎంపిక నైతికంగా సరికాదని విద్యావేత్తలు విమర్శిస్తున్నారు.

**అధికారులకు ఏజ్ లిమిట్ లేదు**

జపాన్ పర్యటనకు వెళ్లేందుకు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఇన్‌ఛార్జ్ ఎమ్ఈవో ఎంపికయ్యారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడైన ఈయన సర్వీసు పూర్తి కావడానికి కేవలం ఒక సంవత్సరం మాత్రమే మిగిలి ఉంది. 55 ఏళ్ల వయోపరిమితి నిబంధనను ఉల్లంఘించి ఆయనను ఎంపిక చేశారు. అధికారుల విభాగానికి వయసు నిబంధన వర్తించదని, ఆయా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా ఈ ఎంపిక చేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు. అయితే ఇలా ఎక్కువ కాలం సర్వీసులో ఉన్న చాలా మంది ఉపాధ్యాయులను విస్మరించడం గమనార్హం. జపాన్ పర్యటన జాబితాలో కొంతమంది విద్యాశాఖ అధికారులు కూడా ఉన్నారు. వారిలో ఇద్దరు వివిధ ఆరోపణలకు సంబంధించి విచారణను ఎదుర్కొంటున్నారు. ఆ అంశాలను పరిశీలించకుండానే వారిని ఎంపిక చేశారు. విదేశీ టూర్లకు సంబంధించిన జాబితా విడుదలైన తర్వాత వారి స్థానంలో ఇప్పుడు మరో ఇద్దరిని ఎంపిక చేయడం విద్యాశాఖపై ఆరోపణలకు తావిస్తోంది.

# స్మార్ట్ కార్డులపై క్రెడిట్ వార్




**నల్గొండ :** తెలంగాణలో కొత్తగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వివాదం ముదురుతోంది. కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్.. కేంద్రం ఖఓఉఐంజ కింద భారీగా సబ్సిడీ భరిస్తున్నప్పటికీ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణలో సన్నబియ్యం పంపిణీకి తాము కూడా భారీగా నిధులు వెచ్చిస్తున్నామని స్పష్టం చేస్తోంది.రేషన్ బియ్యం విషయంలో కేంద్రం, రాష్ట్రం రెండింటికీ ఆర్థిక బాధ్యతలు ఉన్నాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం, ఖఓఉఐంజ కింద పేదలకు అందించే ధాన్యంపై కేంద్ర ప్రభుత్వం భారీ సబ్సిడీని భరిస్తోంది. అదే సమయంలో లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం రవాణా, నిల్వ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ వంటి వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక పాత్ర ఉంది.తెలంగాణ ప్రభుత్వం కేంద్రం అందించే కోటాకు అదనంగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందించేందుకు సొంత నిధులు ఖర్చు చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు. దీంతో మొత్తం రేషన్ వ్యవస్థకు సంబంధించిన ఖర్చును పూర్తిగా కేంద్రానిదే లేదా పూర్తిగా రాష్ట్రానిదే అని చెప్పడం వాస్తవ పరిస్థితిని సరళీకరించినట్లే అవుతుంది.కేంద్రం సన్నబియ్యం వ్యయాన్ని పూర్తిగా భరిస్తే ప్రధాని మోదీ ఫొటో పెట్టేందుకు అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్రం మాత్రం వేల కోట్ల రూపాయల మేర నిధులు, సబ్సిడీలు అందిస్తున్నప్పుడు తమ పాత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వాదిస్తోంది.కానీ ఇక్కడ మరో కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది. ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ప్రజాధనంతో అందించే సంక్షేమ పథకాలకు రాజకీయ నాయకుల ఫొటోలు అవసరమా?రేషన్ కార్డు అనేది పేదల ఆహార హక్కుతో ముడిపడిన అధికారిక పత్రం. అది ఏ పార్టీకి చెందిన ప్రచార సాధనం కాదు. సంక్షేమ పథకాలపై రాజకీయ నేతల ఫొటోల కోసం కేంద్రం, రాష్ట్రం పోటీ పడటం కంటే.. ఆ పథకాల ప్రయోజనం ప్రజలకు ఎంత సమర్థంగా చేరుతుందన్నదే ముఖ్యం.రేషన్ బియ్యం కోట్లాది కుటుంబాల జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ పథకం ద్వారా రాజకీయ మైలేజ్ పొందాలని కేంద్రం, రాష్ట్రంలోని అధికార పార్టీలు రెండూ కోరుకోవడం సహజమే.బియ్యం వెనుక ప్రధాని మోదీ ప్రభుత్వం ఉందన్న సందేశం బలంగా వెళ్తే బీజేపీకి ప్రయోజనం. అదే సమయంలో సన్నబియ్యం, అదనపు కోటా, పంపిణీ వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటే కాంగ్రెస్‌కు రాజకీయ లాభం.అందుకే బియ్యం కంటే 'క్రెడిట్' పెద్ద అంశంగా మారుతోంది.కిషన్ రెడ్డి ప్రతిపాదించినట్లుగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కేంద్రం నేరుగా రేషన్ పంపిణీ చేయడం కూడా ఆచరణలో అంత సులభమైన విషయం కాదు. రేషన్ వ్యవస్థ అనేది కేవలం బియ్యం సరఫరా కాదు. లబ్ధిదారుల డేటా, రవాణా, గోదాములు, రేషన్ డీలర్ల వ్యవస్థ, స్థానిక పర్యవేక్షణ వంటి అనేక అంశాలతో కూడిన సంక్లిష్ట వ్యవస్థ. కేంద్రం సమాంతరంగా మరో పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం కేంద్ర–రాష్ట్ర సంబంధాల్లో కొత్త సమస్యలకు దారితీసే అవకాశం ఉంది.కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది? రాష్ట్రం ఎంత భరిస్తోంది? కార్డుపై ఎవరి ఫొటో ఉండాలి? అనే రాజకీయ వాదనల మధ్య అసలు లబ్ధిదారుడి సమస్య పక్కకు వెళ్లకూడదు.పేదలకు బియ్యం సకాలంలో అందుతోందా? నాణ్యత ఎలా ఉంది? అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ చేరుతోందా? పంపిణీలో పారదర్శకత ఉందా? ఇవే ప్రధాన ప్రశ్నలు కావాలిరేషన్ కార్డుపై ఎవరి ఫొటో ఉన్నా.. ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రచారం కాదు, తమ హక్కుగా అందాల్సిన నాణ్యమైన ఆహారం. అందుకే ఈ వివాదంలో గెలవాల్సింది కేంద్రం కాదు, రాష్ట్రం కాదు. లబ్ధిదారుడే గెలవాలి.

# అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

-మొదటిపేజీ తరువాయి

కేఎన్‌ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేఎన్‌ఎస్‌యూ విశిష్ట సంస్కృతి రాష్ట్రానికి తీసుకురావాలనుకుంటున్నామని తెలిపారు.

**యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా**

తెలంగాణ రాష్ట్రంలో యువ అథ్లెట్లకు ప్రపంచ స్థాయి క్రీడా సామర్థ్యాలు నేర్చుకునే కొత్త అవకాశాలు సృష్టించేలా ఎంవోయూ చేసుకోవడంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు కీలక పాత్ర పోషించారంటూ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మన దేశం 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న సందర్భంలో కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, భారత్ గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేసేందుకు తెలంగాణ సిద్ధమవుతోందన్న సీఎం యంగ్ ఇండియా, స్పోర్టింగ్ ఇండియా అంటూ వ్యాఖ్యానించారు.

**అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ**

కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం తెలంగాణ క్రీడా రంగానికి చరిత్రాత్మక ముందడుగని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభివర్ణించారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను రాష్ట్ర క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మన ప్రతిభకు అంతర్జాతీయ వేదికలు మరింత చేరువ కానున్నాయని వివరించారు.

# వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

-మొదటిపేజీ తరువాయి

మొదలైంది. మంగళవారం వరకు 3,03,066 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఇంకా ఆరు రోజుల గడువు ఉండగా మరో రెండు లక్షల దరఖాస్తులు వస్తాయని సెర్ప్ అంచనా. 2.5 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ సంస్థ తెలిపింది. ఈ మేరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో మహిళా సంఘాలు సాయం చేయాలని సెర్ప్ సూచించింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారుల నివేదికలు మండల, పట్టణాల ద్వారా జిల్లా కలెక్టర్లకు, అక్కడి నుంచి సెర్ప్ ప్రధాన కార్యాలయానికి చేరుతుంది. వాటిని పరిశీలించి సీఈవో కొత్త లబ్ధిదారులను ఖరారు చేస్తారు.

**ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ వేగవంతం**

చేయూత పింఛను దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 25 మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియను ముమ్మరం చేశామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 2,600 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేశామన్నారు. 1,660 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, విచారణ పూర్తి చేసిన తర్వాత ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని ఆయన వెల్లడించారు.

# చినుకు జాడేది?

-మొదటిపేజీ తరువాయి

46. 47 సెంటీమీటర్ల వర్షం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణం కంటే 14 శాతం లోటు వర్షపాతం ఉంది. సీజన్‌లో ఇప్పటివరకు భారీ వర్షాలు నమోదు కా లేదు. రుతుపవనాల కదలికలు చురుకుగా ఉన్నప్పటికీ వేగంగా వీస్తున్న గాలుల ప్రభావంతో వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడడంలేదని నిపుణులు చెబుతున్నారు.

15 జిల్లాల్లో లోటు...: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు తేలికపాటి వర్షాలే నమోదయ్యాయి. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినప్పటికీ ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. ఇప్పటివరకు 15 జిల్లాల్లో 20 శాతం కంటే అధికంగా లోటు వర్షపాతం నమోదైంది. మరో 16 జిల్లాల్లో వర్షపాతం సాధారణమని వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ ఇందులోనూ చాలా జిల్లాల్లో 10 నుంచి 15శాతం లోటు ఉన్న జిల్లాలు ఆరు జిల్లాలున్నాయి. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా వర్షపాతం తీరును పరిశీలిస్తే... కేవలం రెండు మండలాల్లో మాత్రమే అత్యధిక వర్షపాతం నమోదైంది. 73 మండలాల్లో అధిక వర్షపాతం, 269 మండలాల్లో సాధారణ వర్షపాతం, 273 మండలాల్లో లోటు వర్షపాతం, నాలుగు మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదైంది.

**జిల్లాల వారీగా వర్షపాతం తీరు...**

లోటు: ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగుడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్––మల్కాజ్‌గిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం, నారాయణపేట.

సాధారణం: కుమ్రుంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, ములుగు

అధికం: కామారెడ్డి, మెదక్

**మరో పదిరోజులు అంతంతే...**

రాష్ట్రంలో వర్షాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని, ఈ నెల రెండో వారం నుంచి ఇప్పటివరకు వర్షాలు అత్యంత పరిమితంగానే ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షానికి అనుకూల వాతావరణం ఏర్పడడం లేదని, రుతుపవనాలు విరామదశలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. రానున్న పది రోజుల వరకు వర్షాలు తక్కువగా నమోదవుతాయని అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబర్‌లో బంగాళాఖాతంలో ఒకటి రెండు బలమైన అల్పపీడనాలు ఏర్పడితే పరిస్థితి పూర్తిగా మారవచ్చని, సెప్టెంబర్ 10వ తేదీ తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ అల్పపీడనం పశ్చిమ/వాయవ్య దిశలో కదిలితే రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# అధ్యక్షా పదవులు ఎప్పుడు...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్ల సమయం గడుస్తున్నా, పార్టీ కోసం పని చేసిన క్షేత్రస్థాయి కార్యకర్తలను కాంగ్రెస్ నాయకత్వం కనీసం పట్టించుకోకపోవడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ పదవులు, అధికారిక ప్రాధాన్యతలకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కార్యకర్తల గుర్తింపు విషయంలో వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరుకు అద్దం పడుతోంది.సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు, వివిధ కార్పొరేషన్లు , స్థానిక నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం వెంటనే ప్రతిపాదనల జాబితాను అందజేయాలని మహేష్ గౌడ్ పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కోరినప్పటికీ, వారి నుంచి ఆశించిన స్పందన రాకపోవడం శోచనీయం. నియోజకవర్గ స్థాయిలో కష్టపడిన నాయకుల వివరాలను పంపాల్సిందిగా పదే పదే సూచిస్తున్నా, నేతలు జాబితాలను పంపడంలో జాప్యం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో 70 శాతం పదవులను ఏళ్లనుంచి పార్టీని నమ్ముకుని ఉన్న పాతవారికి, 30 శాతం పదవులను కొత్తగా వచ్చిన వారికి సిఫార్సు చేయాలని స్వయంగా పార్టీ అధినేతే బతిమాలుతున్నట్లుగా కోరుతున్నా నేతలు పట్టించుకోకపోవడం పట్ల కేడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు పదవులు, ప్రాధాన్యతలు దక్కితే చాలన్నట్లుగా కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన సాధారణ కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యలు చెప్పుకుందామన్నా మంత్రులు, ఎమ్మెల్యేల దర్శనం దొరకని పరిస్థితి నెలకొంది. కనీసం తమకు రావలసిన నామినేటెడ్ పోస్టుల విషయంలోనైనా న్యాయం జరుగుతుందా అంటే, నేతల అలసత్వం వల్ల ఆ ప్రక్రియ కూడా మూలనపడిపోతోందని కింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను గౌరవించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ స్వార్థ రాజకీయాలను, వర్గపోరును పక్కనపెట్టి తక్షణమే నామినేటెడ్ పోస్టుల జాబితాలను టీపీసీసీకి పంపించకపోతే, కింది స్థాయిలో మొదలైన ఈ అసంతృప్తి జ్వాలలు పార్టీకి పెద్ద గండంగా మారే ప్రమాదం ఉంది

# సంపాదకీయం

## మోదీ మాస్టర్ స్ట్రోక్!

భారత రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసే కీలకమైన 'జమిలి ఎన్నికల' విధానంపై మరోమారు చర్చ మొదలైంది. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమ సర్కారు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల శాసన సభ ఎన్నికలను కలిపి నిర్వహించడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. భారత ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకురావాలనే ప్రయత్నం కొన్ని నెలలుగా కొనసాగుతోంది. లోక్‌సభ, విధానసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే 'వన్ నేషన్?వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చర్చలు తీవ్రమవుతున్నాయి. కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి ఇటీవలి అప్‌డేట్‌లో స్టేక్‌హోల్డర్లలో అధిక శాతం మద్దతు ఉందని, 2034కు బదులు 2029లోనే అమలు చేయవచ్చని సూచించారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అయింది.జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి ప్రకారం, ఇప్పటివరకు సంప్రదించిన సివిల్ సొసైటీ, నిపుణులు, వివిధ సంస్థల్లో సుమారు 99 శాతం మంది జమిలి ఎన్నికలకు అనుకూలంగా మాట్లాడారు. కమిటీ పలు రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. రాజ్యాంగ సవరణ 2028లోగా పూర్తయితే, 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు కొన్ని విధానసభలను కలిపి నిర్వహించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కీలకం. కొన్ని రాష్ట్రాలు తమ అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేసి చక్రం సరిపోల్చుకుంటే మరింత సులభమవుతుంది. దేశంలోని 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా అధికారంలో ఉన్నది. మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. అలా మొత్తంగా 22 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలు జరుగడానికి ముందే ఎన్డీయే పాలిత 11 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే మరో నాలుగు ఎన్డీయే రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగతా ఏడు ఎన్డీయేపాలిత రాష్ట్రాల ఎన్నికలు 2030–31 మధ్య జరుగనున్నాయి. దీంతో జమిలి ఎన్నికల కోసం తమ రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పాలనను వెనక్కి కానీ ముందుకు కానీ జరుపుకునేందుకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని ఎన్డీయే సర్కారు భావిస్తున్నది.2029లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో 'జమిలి' ప్రక్రియకు పెద్దగా ఇబ్బందులు ఎదురు కావడం లేదు. అయితే 2028లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం అసెంబ్లీల గడువు ముగుస్తున్నది. జమిలి ఎన్నికల కోసం ఆయా అసెంబ్లీల కాలాన్ని 5 నెలల నుంచి ఏడాది వరకు పొడిగించాల్సి ఉంటుంది.ఇక బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల గడువు 2030–31లో ముగియనున్నది. వాటి గడువును ఒకటి నుంచి రెండేండ్లు తగ్గించాల్సి వస్తుంది. అయితే, ఇంతటి భారీ సంస్కరణకు పార్లమెంట్ శాసనపరమైన మార్పులు చేయడంతో పాటు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఈ ప్రతిపాదనను జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్ష ప్రభుత్వాలు పెద్దయెత్తున వ్యతిరేకించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలోనే తొలుత తాము అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో జమిలి ప్రక్రియను కొనసాగించడానికి ఎన్డీయే ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయిగతంలో 2034ని లక్ష్యంగా చెప్పినా, ఇప్పుడు ముందుకు తీసుకురావాలనే ఆలోచన బలపడుతోంది. ఇది రెండు దశల్లో అమలు కావచ్చు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం, ప్రియాంకా గాంధీ వాద్రా, సాగరికా ఘోష్, సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. చిదంబరం బలంగా వ్యతిరేకించారు. ప్రస్తుత రూపంలోని ప్రతిపాదన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వాదించారు. ఎన్నికైన అసెంబ్లీల పదవీకాలాన్ని తగ్గించడం సమస్యాత్మకమని అభిప్రాయపడ్డారు. మరోవైపు పద్మ అవార్డు గ్రహీతలు, కొన్ని పాలసీ గ్రూపులు జాతీయ ప్రయోజనంగా చూశారు. అయితే తగిన రక్షణలు, స్పష్టమైన నిబంధనలు అవసరమని సూచించారు. ఎన్నికల కమిషన్‌కు అధిక అధికారాలు రాకుండా జాగ్రత్తలు కావాలని కూడా అభిప్రాయాలు వచ్చాయి.మద్దతుదారులు పదేపదే ఎన్నికల వల్ల జరిగే ఆర్థిక నష్టం, అభివృద్ధి పనుల్లో అంతరాయం, మోడల్ కోడ్ వల్ల పాలనా స్తబ్ధతను ఎత్తి చూపుతున్నారు. జమిలి ఎన్నికలు ఖర్చు తగ్గించి, పాలనకు స్థిరత్వం ఇస్తాయని వాదిస్తున్నారు. ఇక వ్యతిరేకులు ఫెడరల్ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం, ప్రాంతీయ సమస్యలు జాతీయ అంశాల్లో కలిసిపోయే అవకాశం, చిన్న పార్టీలపై ప్రభావం లాంటి వాటిని లెక్కపెడుతున్నారు.జేపీసీ నివేదిక శీతాకాల సమావేశం వరకు వాయిదా పడింది. రాజకీయ సమ్మతి ఏర్పడితే 2029లో పాక్షికంగా అయినా అమలు సాధ్యమే. లేకపోతే 2034 వైపు వెళ్తుంది. ఈ ప్రతిపాదన భారత ప్రజాస్వామ్య పనితీరును పునర్నిర్మించే ప్రయత్నం. సమ్మతి, రాజ్యాంగ రక్షణలు, రాష్ట్రాల సహకారం లేకుండా ముందుకు సాగడం కష్టం. భవిష్యత్ దిశను నిర్ణయించేది పార్లమెంట్ చర్చలు, రాజకీయ సంకల్పమే.కుల గణన విధానంపై విశ్లేషకులు, కార్యకర్తలు, రాజకీయ నేతలతో 'స్క్రోల్' సంస్థ మాట్లాడినప్పుడు పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారిలో అధికశాతం మంది కులాలను లెక్కించేందుకు ఎన్నుకున్న పద్ధతి లోపభూయిష్టమని అన్నారు. ఇటీవల బీహార్, తెలంగాణ తదితర రాష్ట్రాలు కులగణన నిర్వహించినప్పుడు 2011 మోడల్‌కు కట్టుబడి ఉండాలనే మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని వారు ప్రశ్నించారు. జనాభా లెక్కల్లో సేకరించే కుల డేటా నిరుపయోగంగా మారుతుందని కొందరు విమర్శకులు వాదించారు. 2021 సెప్టెంబర్ 21న మోదీ ప్రభుత్వం కుల గణన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లోని 12(డి) పేరాలో '2011 జనాభా లెక్కల నిర్వహణకు ముందు కులాల రిజిస్ట్రీ ఏదీ సిద్ధం చేయలేదు' అని ఉంది. కాగా కులగణన కోసం ఎన్యూమరేటర్లు మొదట ప్రజలను షెడ్యూల్ కులాలు(ఎస్సీ) లేదా షెడ్యూల్ తెగలకు(ఎస్టీ) చెందినవారా కాదా అని అడుగుతారు. ఈ సమయంలో ప్రజలు తమ కులాన్ని ప్రకటించడానికి ఇష్టపడటం లేదని చెప్పే అవకాశం కూడా ఉందని 'ది హిందూ' పేర్కొంది. కాగా కులంపై పరిమితులు లేని ప్రశ్నలు ఉండటం వలన వైవిధ్యంతో కూడిన సమాధానాలు వస్తాయని ఇది అర్థవంతమైన విశ్లేషణను అందించదని విమర్శకులు వాదిస్తున్నారు. 2001 నుంచి జనాభా లెక్కల్లో కులం లెక్కింపుపై వాదన చేస్తున్న సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే దీనిని ప్రణాళికాబద్ధమైన వైఫల్యం అని పేర్కొన్నారు. కులం గురించి పలు ప్రశ్నలు అడగడం వల్ల ఒకే సమాజానికి చెందిన వారు వేర్వేరు కులాల పేర్లతో తమను తాము గుర్తించుకునే అవకాశం ఉంది

## నోట్ల రద్దు తరహాలో మరో కుంభకోణం!



2016 నాటి పెద్ద నోట్ల రద్దు తరహాలోనే, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈ20' ఇథనాల్ పెట్రోల్ విధానం దేశ ప్రజల మీద బలవంతంగా రుద్దుతున్న మరో ప్రయోగమనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పర్యావరణ రక్షణ, రైతుల అభ్యున్నతి, ఇంధన ధరల తగ్గింపు అని ప్రభుత్వం చెప్తున్న కారణాలు ఆచరణలో పచ్చి అబద్ధాలని ఆధారాలతో రుజువవుతున్నాయి. ఈ విధానం వల్ల సామాన్యుల జేబులకు వేలాది రూపాయల చిల్లు పడుతుంటే, బడా కార్పొరేట్లు, చక్కెర మిల్లుల యజమానులు మాత్రం లాభాలు గడిస్తున్నారు. అసలు 'ఈ20' అంటే 80 శాతం పెట్రోల్‌కు 20 శాతం ఇథనాల్ కలిపిన ఇంధనం. చెరుకు, మక్కజొన్న, బియ్యం తదితర వ్యవసాయ ఆధారిత ముడిపదార్థాల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తారు. ప్రభుత్వం ఈ విధానానికి ప్రధానంగా మూడు ప్రయోజనాలను చూపుతున్నది. మొదటిది–ముడిచమురు దిగుమతులపై ఆధారపడడం, ఇంధన కాలుష్య ఉద్గారాలను తగ్గించడం. రెండవది–విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడం. మూడవది–రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు మార్కెట్ కల్పించడం. అయితే వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఆటోమొబైల్ తయారీదారుల సంఘం 'సియామ్' ఈ నెల 4న ప్రభుత్వానికి రాసిన ఒక లేఖ లీక్ కావడంతో 'ఈ20' అసలు బండారం బయటపడింది. అయితే ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో అనంతరం లేఖాంశాన్ని మార్చింది. 'ఈ20' ఇంధనం వాడకం వల్ల మారుతి, హ్యుందాయ్, టాటా వంటి కంపెనీల కార్లలో ఫ్యూయల్ ఇంజెక్టర్లు, ఫ్యూయల్ పంపులు, ఈఆర్జీ వాల్వులు తీవ్రంగా తుప్పుపడుతున్నాయని ఈ నివేదిక వెల్లడించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిబంధనల ప్రకారం ఇంధనంలో క్లోరైడ్ కంటెంట్ 1ఎమ్‌/ఎల్ కన్నా తక్కువ ఉండాలి. కానీ, 'ఈ20' పెట్రోల్ బంకుల్లో 350 ఎమ్‌/ఎల్, వాహనాల ట్యాంకుల్లో 500 ఎమ్‌/ఎల్ వరకు (అనుమతించిన దానికంటే వందల రెట్లు ఎక్కువ) క్లోరైడ్ ఉన్నట్లు ల్యాబ్ టెస్టింగుల్లో తేలింది. దీనికి తోడు ఇథనాల్‌కు గాలిలోని తేమను పీల్చుకునే గుణం ఉండటం వల్ల ఇంధన నాణ్యత దెబ్బతిని, 'ఫేజ్ సెపరేషన్' జరిగి వాహనాలు నడిరోడ్డుపై మొరాయిస్తున్నాయి. 'ఈ20' వాడకంతో వాహనాల ఇంధన సామర్థ్యం భారీగా పడిపోతున్నది. ఒక లీటర్ స్వచ్ఛమైన పెట్రోల్ దహనమైతే సుమారు 32 మెగాజౌల్స్ శక్తి వస్తే, ఇథనాల్ ద్వారా కేవలం 21.1 మెగాజౌల్స్ శక్తి మాత్రమే వస్తున్నది. అంటే పెట్రోల్ కంటే ఇథనాల్‌కు 33 శాతం తక్కువ సామర్థ్యం ఉంటుంది. దీనివల్ల మొత్తం ఇంధన శక్తి సుమారు 8 శాతం మేర తగ్గిపోతుంది. ఫలితంగా, పట్టణాల్లో తిరిగే కార్లలో ఏకంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు మైలేజీ తగ్గిపోతున్నదని సర్వేలు చెప్తుండగా, కనీసం 2 నుంచి 6 శాతం మైలేజీ తగ్గుతుందని ప్రభుత్వం స్వయంగా పార్లమెంటులో అంగీకరించింది. మైలేజీ తగ్గడం వల్ల 2023 ఏప్రిల్ నుంచి 2026 మార్చి మధ్యకాలంలో దేశ ప్రజలు ఏకంగా 6.57 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు ఇంధనాన్ని వాడాల్సి వచ్చింది. ఈ అదనపు ఇంధనం కోసం వాహనదారులు తమ జేబుల నుంచి ఏకంగా రూ.88,234 కోట్లు ఖర్చు చేయాల్సి రావడం క్షమించరాని విషయం. రైతుల ఆదాయం పెంచడానికే ఈ విధానం తెచ్చామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, వాస్తవానికి ఇథనాల్ తయారుచేసే కంపెనీలు, డిస్టిల్లరీలకు మాత్రమే భారీ లాభాలు చేరుతున్నాయి. ఇథనాల్ తయారీకి వాడే మక్కజొన్నను పండించే రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదు. 2025 నవంబర్ నాటికి ఎంఎస్‌పీ రూ.2,400కి పెరిగినా, మార్కెట్లో ధర మాత్రం రూ.1,600కే పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2026 ఆగస్టులో కూడా ఎంఎస్‌పీ కన్నా రూ.391 తక్కువకే మక్కజొన్న అమ్ముడవుతున్నది. పైగా, ఇథనాల్ కంపెనీలకు చౌకగా ముడిసరుకు అందించడం కోసం, ప్రభుత్వమే కిలో రూ.24.41 చొప్పున రైతుల వద్ద కొన్న బియ్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కేవలం రూ.23.20కే వారికి విక్రయిస్తూ కిలోకు రూ.1.20 మేర నష్టాన్ని భరిస్తున్నది. ఇథనాల్ మిశ్రమంతో పెట్రోల్ అత్యంత చౌకగా లభిస్తుందని, ఉద్గారాలు తగ్గి వాహనాలు వేగంగా పరుగులు పెడతాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఊదరగొట్టారు. కానీ ఇది తప్పని తేలింది. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో గగ్గోలు పెడితే ఆ ప్రచారాన్ని ఆపడానికి గడ్కరీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎఫ్–1 రేసింగ్ కార్లలో పూర్తిగా ఇథనాల్ వాడుతుంటారని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ఉదహరించారు. కానీ ఆ ఎఫ్–1 కార్ల ఇంజిన్లు కేవలం ఇథనాల్ కోసమే ప్రత్యేకంగా డిజైన్ చేస్తారని, కేవలం కొన్ని రేసుల తర్వాత ఆ కార్లను తుక్కుగా మార్చేస్తారని, దీనిని సాధారణ కార్లతో పోల్చలేమని ఆయన పేర్కొనలేదు. పెట్రోల్‌లో ఇథనాల్ కలుపడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని ప్రభుత్వం చెప్పిన మాటలు పచ్చి అబద్ధాలని తేలిపోయింది. ఇథనాల్ డిస్టిల్లరీల ప్రక్రియ కోసం ఏకంగా లక్షలాది లీటర్ల అమూల్యమైన భూగర్భ జలాలను నాశనం చేస్తున్నారు. అదీగాక, వాహనాల మైలేజీ పడిపోవడం వల్ల కేవలం మూడేండ్లలో ఏకంగా 6.57 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు ఇంధనం మండటం పర్యావరణంపై తీవ్రమైన కాలుష్య భారాన్ని మోపుతున్నది. కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల పక్షాన నిలబడి, పాత వాహనదారులకు స్వచ్ఛమైన పెట్రోల్ పొందే హక్కును కల్పిస్తూ, ఇంధన నాణ్యతపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలి.

## వికసిత్ భారత్ సాధ్యమేనా!



మన చదువులు వర్తమాన అవసరాలకు తగినట్టు ఉండటం లేదని చాన్నాళ్లుగా నిపుణులు ఘోషిస్తున్నారు. చివరకు చదువయ్యాక అందించే నైపుణ్యాలు కూడా ఎందుకూ కొరగావటంలేదని తాజాగా నీతి ఆయోగ్ నివేదిక చెప్పడం ఆందోళన కలిగించే అంశం. దాని ప్రకారం ఉన్నత విద్యావంతుల్లో కేవలం 8.25 శాతం మందికి మాత్రమే విద్యార్హతకు తగిన ఉద్యోగం లభిస్తోంది. 2014--15 నుంచి ఇంతవరకూ రూ. 34,000 కోట్లు వెచ్చించి 7.67 కోట్లమందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చినా ఫలితం అంతంతమాత్రమేనని నివేదిక చెబుతోంది. 15--29 యేళ్ల మధ్యవయస్కులైన 8.7 కోట్లమందైతే చదువు, పని, శిక్షణల్లో అన్నింటికీ దూరంగా ఉండిపోయారంటున్నది. వీరు నిరుపేద వర్గాలవారు. మొన్న మార్చిలో విడుదలైన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ (పీఎల్‌ఎఫ్) సర్వే ప్రకారం యువతలో వీరు 25 శాతం. నైపుణ్యాభివృద్ధి గురించి మాట్లాడటం మొదలై రెండు దశాబ్దాలు దాటుతున్నా, ఆ కోర్సులపై తమకు స్పష్టత లేదని 40 శాతంపైగా యువత చెప్పారని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. ఇంత సమాచార లోపం ఉన్నప్పుడు ఎన్ని పథకాలు పెట్టి ఏం ప్రయోజనం?ప్రపంచ దేశాల్లో యువజనం అధికంగా గల దేశాల్లో భారత్ ఒకటి. మన జనాభాలో 65 శాతంమంది 35 యేళ్ల లోపువారు. సక్రమంగా వినియోగించుకోగలిగితే వీరు దేశానికి అపురూపమైన సంపద. ప్రపంచంలో చాలా దేశాలు వృద్ధ జనాభా ఎక్కువై దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. కానీ మనకు దండిగా యువత ఉన్నా వారికి ఉపాధి కల్పనలో విఫల మవుతున్నాం. ఏటా సమర్పించే వార్షిక బడ్జెట్‌లో గణాంకాలు ఘనంగా కనబడతాయి. కేటాయింపులు కళ్లు చెదిరేలా ఉంటాయి. కానీ ఫలితాలు చూస్తే ఇలా బావురుమంటాయి. ఉండాల్సినంత లేకున్నా ఉన్నత విద్యాసంస్థల విస్తరణ గతంతో పోలిస్తే పెరిగింది. ఈ సంస్థలు యేటా లక్షలాదిమంది పట్టభద్రుల్ని తయారుచేస్తున్నాయి. కానీ అభ్యసన ఫలితాలు గమనిస్తే అవి అంతంతమాత్రమనీ, ఉపాధి సామర్థ్య లోపాలు అపారమనీ నీతి ఆయోగ్ నివేదిక ఒకటి లోగడే చెప్పింది. చదువులో సమాన అవకాశాలు లేకపోవడం ఒక సమస్య అయితే... ఉత్పాదక ఉద్యోగాల కొరత ఏర్పడటం మరో సమస్య. ఈ సమస్యలపై లోతైన అధ్యయనం చేసి, సకాలంలో తగిన పరిష్కారాలు వెదకనట్టయితే అపురూప సంపదగా ఉండాల్సిన మన యువశక్తి కాస్తా ఆర్థిక, సామాజిక ఒత్తిళ్లకు మూలకారణమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇన్ని లక్షలమంది ఉన్నత విద్యకెదిగారని అనుకోవటంవల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. వారికుండాల్సిన మౌలిక అభ్యసనాలు, నైపుణ్యాలు, ఉత్పాదకతకు తోడ్పడే ఉపాధి, నిరంతర నైపుణ్యాభివృద్ధి ఉంటేనే మానవ వనరుల్ని మనం సక్రమంగా వినియోగించుకుంటున్నట్టు లెక్క. మన నిరుద్యోగిత 2017--18లో 18 శాతం ఉంటే 2022--23 నాటికి అది 10 శాతానికి తగ్గిందని, నిలకడగా అక్కడే ఉందని గణాంకాలు చెబుతున్నాయి. వీరంతా 15--29 యేళ్ల మధ్యవయస్కులు. కానీ పట్టభద్రులు, అంతకు మించి చదివిన 25 యేళ్ల లోపువారిలో నిరుద్యోగిత 1983 నాటికి 35 శాతమైతే, 2023 కల్లా అది 39 శాతమైంది. అసలు నిరుద్యోగిత రేటు లెక్కగట్టే తీరే లోపభూయిష్టమైనది. ఉపాధి కోరుతున్నవారిలో లభించనివారి శాతమెంతో అది వెల్లడిస్తుంది. అధికారిక సర్వేల్లో నిరుద్యోగులుగా ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుంటారనుకోవటానికి లేదు. ఇక మహిళల్ని సర్వేలు సరిగా పరిగణనలోకి తీసుకోవటంలో విఫలమవుతున్నాయని తరచు ఆరోపణలొస్తుంటాయి. వారిని కూడా లెక్కేస్తే ఈ నిరుద్యోగ పటాలం అనూహ్యంగా ఉంటుంది. ఏ ఉద్యమాలు గాల్లోంచి పుట్టుకురావు. దేశాన్ని ఓ కుదుపు కుదిపిన జెన్ జీ ఉద్యమం కేవలం నీట్ ప్రశ్నపత్రాల లీకువల్లే వచ్చిందనుకోవటానికి వీల్లేదు. అది తక్షణ ప్రేరణ అయితే కావొచ్చుగానీ... చదువుకు తగిన ఉపాధి లభించకపోవటం, అసలు చదువులే ప్రామాణికంగా లేకపోవటం మన యువతను నిరాశానిస్పృహల్లో ముంచెత్తు తున్నది. వర్తమాన అవసరాలకు తగిన పాఠ్యాంశాలుండటం, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అలవర్చటం అవసరం. అలాగే డబ్బుకొద్దీ ప్రామాణిక విద్య అనే ధోరణి మారాలి. నీతి ఆయోగ్ నివేదికైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. విధానాలు సరిచేసుకోవాలి.

## ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

---బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు





**రామంతాపూర్, ఆగస్టు 26 ( మన మీ వార్త ):**
ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రామంతాపూర్ డివిజన్‌లోని గాంధీనగర్ మసీదు, నెహ్రూనగర్ ప్రాంతాల్లో మిలాద్-ఉన్-నబీ సందర్భంగా నిర్వహించిన స్వీట్ పంపిణీ కార్యక్రమాల్లో గంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు స్వీట్లు పంపిణీ చేసి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, ప్రేమ, శాంతి, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు జహంగీర్, మనీష్, ఫయాజ్, సమీర్, సాలార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఎస్ఐఆర్‌పై హెచ్ఎంటీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ రివ్యూ సమావేశం

-- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన

**ఉప్పల్, ఆగస్టు 26 ( మన మీ వార్త):**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుపై హెచ్ఎంటీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, హెచ్ఎంటీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై నేతలకు పలు సూచనలు, సలహాలు



చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో పేర్లు లేని అర్హులైన ఓటర్లు వెంటనే సంబంధిత బీఎల్ఓల దృష్టికి తీసుకెళ్లాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఓటర్ల పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా పనిచేయాలని సూచించారు.అదేవిధంగా హెచ్ఎంటీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీల నియామక ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డివిజన్ కో-ఆర్డినేటర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో హెచ్ఎంటీ డివిజన్ కో-ఆర్డినేటర్లు సుధాకర్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లో మిలాద్-ఉన్-నబీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్






**రామంతపూర్, ఆగస్టు 26 ( మన మీ వార్త ):**
వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సాబేరా కాలనీలో మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సాబేరా కాలనీ వాసులకు ఆకారపు అరుణ్ పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సాబేరా కాలనీ అధ్యక్షులు మొహమ్మద్ అశ్వక్, ఫారూక్ గౌస్, శంభు, కే. స్వామి, గొలుసుల స్వామి, కిషోర్, అరుణ్, సాయి చారి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ కేసిఆర్ నగర్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**రామంతాపూర్, ఆగస్టు 26 ( మన మీ వార్త):**
ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
రామంతాపూర్‌లోని కేసిఆర్ నగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోదరభావం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ వంటి మానవీయ విలువలను ప్రబోధించిన హజ్రత్ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన బోధనలు సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, సౌభ్రాతృత్వం, సమృద్ధి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ చౌరస్తా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి

---- ఉప్పల్ సిపిఎం నాయకులు పెద్ద స్వామి

**ఉప్పల్, ఆగస్టు 26 ( మన మీ వార్త ):**
ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ చౌరస్తా--బొంధాల గడ్డ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీపీఎం ఉప్పల్ నాయకులు పెద్ద స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విలేకరులకు ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రాంతంలో కొందరు బహిరంగంగా మద్యం సేవించడం, బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కళాశాలలకు వెళ్లే విద్యార్థినులు, విధులకు వెళ్లే మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే విచ్చలవిడిగా చెత్త వేయడం వల్ల దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారికి ఇరువైపులా వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందన్నారు.గౌడ్స్ శ్మశాన వాటికకు సరైన గేటు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగే



అవకాశం ఉందని, వెంటనే గేటు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యలు అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.
శ్రీనగర్ కాలనీ చౌరస్తా--బొంధాల గడ్డ ప్రాంతాన్ని అధికారులు వెంటనే పరిశీలించి, బహిరంగ మద్యం సేవించడం, మూత్ర విసర్జనను అరికట్టడంతో పాటు చెత్త తొలగింపు, దోమల నివారణ, వాహనాల పార్కింగ్ సమస్య పరిష్కారం, గౌడ్స్ శ్మశాన వాటికకు గేటు ఏర్పాటు వంటి చర్యలను చేపట్టాలని పెధస్వామి డిమాండ్ చేశారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# మిలాద్- ఉన్ -నబి వేడుకలు ఘనం.. భక్తిశ్రద్ధలతో ప్రవక్త జన్మదిన వేడుకలు!







**జవహర్ నగర్ ఆగస్టు 26 :(వార్త ప్రతినిధి)**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జవహర్ నగర్ పరిధిలో ఇస్లాం ప్రవక్త హజ్రత్ మహమ్మద్ ముస్తఫా జన్మదిన వేడుకైన మిలాద్-ఉన్-నబి పండుగను స్థానిక ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలు నగరంలో ఆధ్యాత్మిక శోభనం సంతరించుకున్నాయి.

**ప్రత్యేక ప్రార్థనలు...**
పట్టణంలోని మసీదులు, ఈద్గాలు రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో ముస్తాబయ్యాయి.
ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించిన ముస్లింలు మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వాలు పరిమళించాలని, సర్వజన సంక్షేమం కలగాలని అల్లాను ప్రార్థించారు. ప్రధాన వీధుల గుండా సాగిన షోభాయాత్రలు (జూలూస్) విశేషంగా ఆకట్టుకున్నాయి.
“యా నబీ సలామ్ అలైకా” అంటూ ఆలపించిన గీతాలతో జవహర్ నగర్ మార్మోగింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, మసీదు కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు , పేదలకు వస్త్రదానాలు ఘనంగా చేపట్టారు.

**ప్రముఖుల హాజరీ..**
ఈ వేడుకల్లో జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్లు మేకల కావ్య, శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ ఫరూక్, మొహమ్మద్ అబ్బు పాల్గొన్నారు.
మైనారిటీ పార్టీ అధ్యక్షులు పాశామీయా, జనరల్ సెక్రటరీ ఉమర్ ధరాస్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాన్ తదితర జవహర్ నగర్ నాయకులు, కార్యకర్తలు,



అహ్మద్ పాషా, ముస్లిం పెద్దలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసి శాంతిభద్రతలను పర్యవేక్షించింది.

# మధుమేహంతో కిడ్నీలకు ముప్పు.. జాగ్రత్త తప్పనిసరి

చిన్నపాటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ముప్పు --- నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ప్లాంట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రామ్

**మంచిర్యాల, ఆగస్టు 26,( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**




మధుమేహం కేవలం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడమే కాకుండా.. కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతూ వాటి పనితీరును దెబ్బతీస్తోందని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌రామ్ హెచ్చరించారు. కిడ్నీ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి విషమించే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రారంభ దశలోనే అప్రమత్తం కావాలని సూచించారు. బుధవారం మంచిర్యాలలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కిడ్నీ వ్యాధులు ఒక్కసారిగా బయటపడవని, శరీరం ఇచ్చే చిన్నచిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయడం వల్లే సమస్య ముదిరే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కాళ్ల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు, రాత్రివేళల్లో తరచూ మూత్రం రావడం వంటి లక్షణాలను తేలిగ్గా తీసుకోవద్దని స్పష్టం చేశారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ ప్రవీణ్‌రామ్ సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు రక్తంలో చక్కెర, రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. కిడ్నీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన చికిత్సతో సమస్య తీవ్రతను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా.. ముందస్తు పరీక్షలతో కిడ్నీలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. కిడ్నీ వ్యాధులపై గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.
కిడ్నీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించాల్సి వస్తుందని.. ముందస్తు జాగ్రత్తలే ఆరోగ్యానికి రక్షణ కవచమని డాక్టర్ ప్రవీణ్‌రామ్ స్పష్టం చేశారు.

# గొంతులో చేప ముల్లు, చాకచక్యంగా తొలగించిన వైద్యుడు

**- ఎండోస్కోపీతో ముల్లు తొలగింపు, ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు**

**మంచిర్యాల,ఆగస్టు 26 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**

భోజనం చేస్తుండగా గొంతులో చేప ముల్లు ఇరుక్కుని తీవ్ర అసౌకర్యానికి గురైన వ్యక్తికి మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ వైద్యులు సకాలంలో చికిత్స అందించి ఉపశమనం కల్పించారు. ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుక్కున్న చేప ముల్లును అత్యంత చాకచక్యంగా తొలగించి రోగికి ఊరట కల్పించారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం ఆవడం గ్రామానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తు చేప ముల్లు గొంతులో ఇరుక్కుంది. దీంతో తీవ్ర అసౌకర్యానికి గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు తరలించారు. రోగిని పరీక్షించిన డాక్టర్ నవీన్ ఆడెపు పరిస్థితిని గుర్తించి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుక్కున్న చేప ముల్లును సురక్షితంగా తొలగించారు. వైద్యుల చాకచక్యంతో



గొంతులో నుండి తొలగించిన చేప ముల్లు

ముల్లు బయటకు రావడంతో రోగికి వెంటనే ఉపశమనం లభించింది. చేప ముల్లు విజయవంతంగా తొలగించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో వైద్యులు ఆయనను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అత్యవసర సమయంలో సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడం, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడం వల్ల ఎలాంటి ప్రమాదం లేకుండా సమస్యను పరిష్కరించగలిగామని వైద్యులు తెలిపారు.

# సికింద్రాబాద్‌లో మదర్ థెరిసా విగ్రహం వద్ద కనీస ఏర్పాట్లు చేయకపోవడాన్ని ఖండిస్తున్నాం

**క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుసలేం మత్తయ్య**

**హైదరాబాద్, ఆగస్టు 26 ( మన మీ వార్త ):**

సికింద్రాబాద్‌లోని మదర్ థెరిసా విగ్రహం వద్ద జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కనీస ఏర్పాట్లు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూషలేం మత్తయ్య అన్నారు.మదర్ థెరిసా మానవతా సేవలకు ప్రతీకగా, నోబెల్ శాంతి బహుమతి గ్రహీతగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. ఆమె జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వేడుకలు జరుగుతుండగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మదర్ థెరిసా విగ్రహం వద్ద ప్రభుత్వపరంగా ఎలాంటి కనీస ఏర్పాట్లు చేయకపోవడం విచారకరమన్నారు. విగ్రహం వద్ద కేవలం కాథలిక్ చర్చి ఆధ్వర్యంలో పూల అలంకరణ మాత్రమే ఏర్పాటు చేశారని, గత ప్రభుత్వాల సమయంలో చేసిన విధంగా అలంకరణలు, వీధి దీపాలు, రాత్రి లైటింగ్ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన విమర్శించారు. మదర్ థెరిసా జయంతి వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సుమారు 20 రోజుల క్రితమే మదర్ థెరిసా చారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎడ్వర్డ్ సామ్యూల్ మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాసినా స్పందన



లేకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మదర్ థెరిసా జయంతి సందర్భంగా తగిన గౌరవం ఇవ్వకపోవడం తెలంగాణ క్రైస్తవ సమాజానికే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజాన్ని, మానవతా సేవలు చేస్తున్న మహిళలను అవమానించినట్లుగా భావిస్తున్నామని మత్తయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా పర్సిక్యూటెడ్ క్రిస్టియన్ ఫోరం మరియు క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి సభ్యులు మదర్ థెరిసా విగ్రహానికి నివాళు లర్పించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెరూషలేం మత్తయ్య, మాధవి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మహిళా సంఘాలే మాదకద్రవ్య రహిత సమాజానికి ‘సంఘమిత్రలు

**- మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి మహిళ భాగస్వామి కావాలి**

**- 112కు సమాచారం ఇవ్వండి.. యువత భవిష్యత్తును కాపాడండి**

**- వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత**

**- జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**మన మీ వార్త ఆగస్టు 26: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ తన కుటుంబంతో పాటు గ్రామాలను, పట్టణాలను కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే “సంఘమిత్ర”గా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు “సంఘమిత్ర -- మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు”ను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాయని, గర్భిణీలకు పోషకాహారం అందించడం నుంచి చిన్నారులకు మధ్యాహ్న భోజనం, అక్షరాస్యత, కుటుంబ సంక్షేమం, సామాజిక ఆడిట్ వంటి అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పనిచేస్తున్నారన్నారు. జనగామ జిల్లాలో మహిళల చైతన్యం ప్రత్యేకమని పేర్కొంటూ, ఆ చైతన్యాన్ని సమాజ భద్రత కోసం వినియోగించాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 26 లక్షల జనాభాకు కేవలం 3 వేల మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని, అందువల్ల మహిళా సంఘాల సహకారం అత్యంత అవసరమని వివరించారు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ వ్యసనం అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ఇప్పుడే సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు.

యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారిని కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి మహిళా సంఘం బాధ్యత అని స్పష్టం చేశారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావం వెంటనే కనిపించకపోయినా కొంతకాలానికి మెదడు, నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్తులుగా చూడడం సరికాదని, వారికి చికిత్స అందించి, తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాలు సామాజిక మార్పుకు బలమైన వేదికలుగా ఉన్నాయని, పోలీస్ శాఖలో ఉన్న పరిమిత సిబ్బందితో పోలిస్తే మహిళా సంఘాల ద్వారా లక్షలాది మందికి అవగాహన కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళా సంఘ సమావేశంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై తప్పనిసరిగా చర్చించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైనట్లు తెలిసినా, గంజాయి విక్రయాలు, రవాణా (లేదా) వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు.



సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు అవసరమైతే బహుమతులు కూడా అందజేస్తామని వెల్లడించారు.

పాఠశాల నిర్వహణ కమిటీల్లో ఉన్న మహిళా సభ్యులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి (లేదా) ఇతర తరగతుల విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు రాకపోవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, అనుమానాస్పదంగా ప్రవర్తించడం వంటి అంశాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

సంఘమిత్ర కార్యక్రమం ఒకరోజు కార్యక్రమంతో ముగిసేది కాదని, ఇకపై మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సమావేశాల్లో పోలీసు అధికారులు క్రమం తప్పకుండా పాల్గొని, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలనకు మహిళా సంఘాలే ప్రధాన శక్తిగా నిలవాలన్నారు. జిల్లాలో సుమారు 1.25 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరి ద్వారా ప్రతి ఇంటికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లవచ్చని చెప్పారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాల్లో గృహ హింస, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ మహిళా సంఘాలు, సంఘ సమాఖ్యలు, కాలనీ సమావేశాల్లో చర్చించి, యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అదే విధంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ.. జనగామ జిల్లా మహిళా సంఘాలు రాష్ట్రంలోనే అత్యంత చైతన్యవంతమైన సంఘాలుగా గుర్తింపు పొందాయన్నారు.

డ్రగ్స్ మొదట సరదాగా ప్రారంభమై చివరకు ప్రాణాంతక వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు, ఆలస్యంగా ఇంటికి రావడం, రాత్రిళ్లు మేల్కొని ఉండడం, కొత్త స్నేహాలు, చేతులపై ఇంజెక్షన్ గుర్తులు, పెదాలు నల్లబడటం వంటి లక్షణాలను గమనించాలని సూచించారు. సమస్యను దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు (లేదా) డీ-అడిక్షన్ కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాదకద్రవ్యాల నియంత్రణకు అమలులో ఉన్న ఎన్‌డీపీఎస్ చట్టం--1985 ప్రకారం గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం, దాచిపెట్టడం వంటి నేరాలకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు ఉంటాయని వివరించారు. డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సదస్సులో సైకాలజిస్ట్ డా. విజయక్రాంతి మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, చికిత్స, పునరావాసంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

అలాగే డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికల రూపంలో హృద్యంగా ప్రదర్శించి సందేశాన్ని అందించారు.

అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై వారందరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, ఏపీడీ నూరుద్దీన్, చాకలి ఐలమ్మ సమాఖ్య నాయకురాలు మమత, ఇతర పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన. ఎమ్మెల్యే జీఎస్సార్...



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో దమ్మన్నపేట,దుంపుల్లపల్లి రేగొండ గ్రామాల రైతు వేదికలలో ఒ మడత పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయపడిన మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

భూపాలపల్లి, 26 ఆగస్టు 2026 రేగొండ మండలం గూడెపల్లి గ్రామానికి చెందిన గుండె స్వర్ణలత అనే మహిళ వ్యవసాయ పనుల నిమిత్తం తమ పొలంలో పని చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన బాంబు పేలి తీవ్రంగా గాయపడిన ఘటనపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



స్పందించారు.బాధిత మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, జరిగిన సంఘటన వివరాలను కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇలాంటి ప్రమాదకర ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా పేలుడు పదార్థాలను ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదకరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఓదెల శివ తండ్రి బిక్షపతి మృతిచెందిన విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిక్షపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జరుగుతున్న పలు శుభకార్యాలలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

సంగెం మండలం కొత్తగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ వాసం రజిత - సాంబయ్య దంపతుల కుమారుడు అఖిల్ - ఆకాంక్ష ల వివాహం. పరకాల పట్టణ వాస్తవ్యులు పోరండ్ల వసంత - వెంకటేశ్వర్లు దంపతుల కుమారుడు కిరణ్ - తనూజ ల వివాహం. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు నత్తి చిత్తరంజన్ దాస్ నిచ్చితార్థం. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

**కాసిపేట, ఆగస్టు 26 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**



కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు సంతోష్ కుమార్ సింగ్ (42) పాము కాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం తన ఇంటి సమీపంలో ఉండగా పాము కాటుకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.మృతుడు కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ కీలక తీర్మానాలు

**హైదరాబాద్, ఆగస్టు 26 ( మన మీ వార్త):**



సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. సేవాలాల్ సేన 12వ ఆవిర్భావ జెండా పండుగలను సెప్టెంబర్ 9న అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర కేంద్రంలో కొంపల్లిలో నిర్వహించనున్న ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. మైదాన ప్రాంతాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని, బంజారా సమాజానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, జీఓ నంబర్ 3ను సాధించేందుకు పోరాటం కొనసాగించాలని తీర్మానించారు. ప్రభుత్వ అజమాయిషీ లేకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేకుండా, ఫీజుల నియంత్రణ లేని ప్రైవేట్ యూనివర్సిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బంజారా సమాజానికి రాష్ట్ర మంత్రి మండలిలో అవకాశం కల్పించాలని కోరారు. సేవాలాల్ సేన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజీవ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, మాలోత్ సైదా నాయక్, వెంకన్న నాయక్, లలితాబాయి, మోతీలాల్ నాయక్, కళ్యాణ్ నాయక్, భాస్కర్ నాయక్, లాలూ నాయక్ తదితరులు వేదికపై పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ నాయకులు సమావేశానికి హాజరయ్యారు.

## మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఉర్సు దర్గా, పోచంమైదాన్ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**మన మీ వార్త ఆగస్టు 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కీర్ పంపిణీ చేశారు.అలాగే ఉర్సు దర్గా కు వచ్చే భక్తులకు కొరకు నిర్మించిన విశ్రాంతి గదులను మంత్రి సురేఖ గారు ప్రారంభించారు.



ఈ సందర్భంగా కొండా సురేఖ గారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవతా విలువలను బోధించారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, కులమత సామరస్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.
కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా జీవించడమే ప్రవక్త మహమ్మద్ బోధనల సారాంశమని మంత్రి పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజలందరిలో ప్రేమ, సోదరభావం, మానవతా దృక్పథాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

## అటవీ మొక్కలను వేర్లతో తొలగిస్తూ పనులు?

- అనుమతులపై స్థానికుల్లో సందేహాలు
- అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి



**కాసిపేట, ఆగస్టు 26 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట మండలంలోని రొట్టెపల్లి గ్రామంలో నర్సింగరావు చెరువుకు వెళ్లే మార్గంలో గుట్టబోరు సమీపంలోని అటవీ ప్రాంతంలో భారీ మొక్కలను వేర్లతో సహా తొలగిస్తూ పనులు చేపడుతున్నట్లు స్థానికులు తెలిపారు.దారి పక్కన ఉన్న పెద్ద మొక్కలను యంత్రాలు, ఇతర పరికరాల సహాయంతో తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఈ విధంగా మొక్కలను తొలగిస్తూ పనులు చేపట్టేందుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనే అంశంపై స్థానికుల్లో చర్చ జరుగుతోంది. అటవీ ప్రాంతంలో జరుగుతున్న పనులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**మన మీ వార్త ఆగస్టు 26: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

రాయపర్తి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానా లో వ్యాధి నిరోధక టీకా లు చిన్నారులకు వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలను తనిఖీ చేసి, గడువు తీరిన మందుకు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మందులను సురక్షితంగా భద్రపరిచే తీరును పరిశీలించారు. ల్యాబొరేటరీ లో మందుల నిలువ, ఇతర వైద్య సామగ్రి గురించి ల్యాబ్ ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు.
ల్యాబొరేటరీని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ల్యాబ్ ఇన్‌చార్జిని కలెక్టర్ ఆదేశించారు.
ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.
ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందులు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఆరోగ్య కేంద్రానికి సమస్యలతో వచ్చిన పేషెంట్స్ తో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి మాటల్లో ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల గురించి వారి మాటల్లో తెలుసుకున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్,సంబంధిత గ్రామ సర్పంచ్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆగస్టు 31లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలి
- కాసిపేట మండలంలో విస్తృత ప్రచారానికి అధికారుల చర్యలు

**కాసిపేట, ఆగస్టు 26 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేయనున్న చేయూత పింఛన్లకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. స్వీకరించిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు చెందిన అర్హులైన వారి నుంచి చేయూత పింఛన్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సమాచారం చేరేలా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలు, ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగలు నివసించే ప్రాంతాలు, గిరిజన తాండాల్లో ప్రత్యేక ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడి నుంచి గ్రామపంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 31, 2026లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాల్లో తెలిపారు.ప్రస్తుతం వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ రోగులు, ఫైలేరియా బాధితులకు చేయూత పింఛన్లు అందుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు, అర్హతల ప్రకారం కొత్తగా అర్హత పొందిన వారు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.దరఖాస్తుదారుల వయస్సు, ఆదాయం, కుటుంబ పరిస్థితులు, వైకల్యం లేదా సంబంధిత వృత్తికి సంబంధించిన నిబంధనలను పరిశీలించి అర్హత నిర్ధారించనున్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ పొందని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు కాసిపేట ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ , ఎంపీపీ సప్దర్ అలీ తెలిపారు. మండలంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ సమాచారం చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్హులైన వారు తమ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులను లేదా సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి, గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## మల్బరీ సాగుతో ఎకరానికి రూ. 2 లక్షల ఆదాయం:

- జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న.

శాస్త్రవేత్తలు, అధికారులు 'మేరా రేషమ్ -- మేరా అభిమాన్ 2.0'లో భాగంగా బూరుగుపాడులో క్షేత్రస్థాయి పరిశీలన

పంట మార్పిడితో అధిక లాభాలు సాధించాలని రైతులకు పిలుపు





**మన మీ వార్త ఆగస్టు26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

కేంద్ర సిల్క్ బోర్డు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మల్బరీ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టిన "మేరా రేషమ్ -- మేరా అభిమాన్ 2.0 (నా పట్టు -- నా అభిమానం)" కార్యక్రమంలో భాగంగా బుధవారం డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ, కర్ణాటక (మైసూర్) కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త జె. శ్రీకాంత్ నాయక్ స్థానిక రైతు నందిగామ రామిరెడ్డి మల్బరీ తోటను పరిశీలించి రైతులతో ముఖాముఖీ నిర్వహించారు.

**మల్బరీ సాగు ముఖ్యాంశాలు ఉ ప్రయోజనాలు:**

అధిక ఆదాయం: సాంప్రదాయ పంటలైన వరి, పత్తి, మిరప, మొక్కజొన్నలకు బదులుగా పంట మార్పిడి పద్ధతిలో మల్బరీ సాగు చేపడితే ఎకరానికి ఏటా రూ. 2 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చు.

**ఏడాదికి 5-6 పంటలు:** ఒకసారి నాటితే ఏడాదికి 5 నుంచి 6 సార్లు దిగుబడి తీసుకోవచ్చు.

తక్కువ పెట్టుబడి -- ఎక్కువ రక్షణ: ఈ పంటకు పురుగు మందుల అవసరం ఉండదు, రసాయన ఎరువుల వాడకం చాలా తక్కువ. కోతులు, దొంగల బెడద అస్సలు ఉండదు.


**సామూహిక సాగు లక్ష్యం:** ప్రతి గ్రామంలో క్లస్టర్ స్థాయిలో కనీసం 50 ఎకరాల్లో మల్బరీ సాగు విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

శాస్త్రీయ పరిష్కారాలు: రైతులు ఎదుర్కొంటున్న వేరుకుళ్ళు తదితర సమస్యలకు మైసూర్ శాస్త్రవేత్త శ్రీకాంత్ నాయక్ శాస్త్రీయ నివారణోపాయాలను వివరించారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, ఆధునిక సాంకేతికతను పాటిస్తే తక్కువ శ్రమతో స్థిరమైన ఆదాయం పొందవచ్చని, గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారి కె. సురేష్, స్థానిక రైతులు, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించిన డాక్టర్ చల్మారెడ్డి

- ప్రజాసేవలో ఆయన సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే మేఘారెడ్డి
- డాక్టర్ చల్మారెడ్డి మృతి వనపర్తి ప్రాంతానికి తీరని లోటు

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త**




వనపర్తి జిల్లా : వనపర్తి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, వైద్య వృత్తిలో తనదైన ముద్ర వేసిన డాక్టర్ చల్మారెడ్డి సేవలు మరువలేనివని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. డాక్టర్ చల్మారెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్ చల్మారెడ్డి అందించిన సేవలు ఎంతో విలువైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్యుడిగా తన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, అనారోగ్యంతో తన వద్దకు వచ్చిన వారికి వైద్య సేవలు అందించడమే కాకుండా వారిలో ధైర్యం నింపేవారని తెలిపారు. వనపర్తి ప్రాంత ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని అన్నారు.వైద్య సేవల్లో ప్రత్యేక గుర్తింపు,వైద్య వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించి డాక్టర్ చల్మారెడ్డి పనిచేశారని మేఘారెడ్డి తెలిపారు.
ఆరోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య సలహాలు, చికిత్స అందించడంలో ఆయన చూపిన శ్రద్ధ అభినందనీయమన్నారు.సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం ద్వారా ఆయన ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలు, ప్రజల పట్ల చూపిన మానవతా దృక్పథం ఆయనను ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిపివేస్తాయని అన్నారు.ప్రజలకు తీరని లోటు,డాక్టర్ చల్మారెడ్డి మృతి వనపర్తి ప్రాంత ప్రజలకు మాత్రమే కాకుండా వైద్య రంగానికి కూడా తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందిస్తూ ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన ఆయన ఇక లేరనే విషయం బాధాకరమన్నారు.ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ చల్మారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.డాక్టర్ చల్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రార్థించారు...

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు

- ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను సరిచూసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

**మన మీ వార్త ఆగస్టు 26: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభల్లో సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటరు జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకునేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన పౌరులు ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు నమూనా--6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం నమూనా--7, వివరాల సవరణ కోసం నమూనా--8ను వినియోగించుకోవాలని సూచించారు.

ఆచూకీ లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన, రెండు చోట్ల నమోదైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ, వార్డు సభల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అందులో ఏవైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే తగిన ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబితాలతోపాటు అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్ల వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించనున్నట్లు వెల్లడించారు.

అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారి ద్వారా ఓటరుకు లేదా వారి కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేస్తారని పేర్కొన్నారు. నోటీసులో తెలిపిన తేదీ, సమయం, ప్రదేశంలో ఓటరు స్వయంగా విచారణకు హాజరై అవసరమైన అసలు ధ్రువపత్రాలను చూపించాలని సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు సమీప గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయంలో విచారణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎదుట హాజరై ధ్రువపత్రాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల సేవల అంతర్జాల వేదిక ద్వారా కూడా సంబంధిత పత్రాలను ముందుగానే జతచేయవచ్చని తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు ఎన్నికల సంఘం గుర్తించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించాలని పేర్కొన్నారు.

1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి అందజేయాలని తెలిపారు. 2004 డిసెంబర్ 2 తరువాత జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. శాశ్వత నివాస, అటవీ హక్కులు, కుల, జనన ధ్రువపత్రాలు, కుటుంబ నమోదుపత్రం, ప్రభుత్వ భూమి లేదా గృహ కేటాయింపు పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పదో తరగతి లేదా ఇతర విద్యార్హత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, పింఛను చెల్లింపు ఆదేశ పత్రం, జాతీయ పౌరుల నమోదుపత్రంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. 2002 ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాతో వివరాలు సక్రమంగా అనుసంధానమైన ఓటర్లు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆగస్టు 10లోగా గణన పత్రాన్ని సమర్పించని వారు దావాలు, అభ్యంతరాల స్వీకరణ కాలంలో దరఖాస్తు నమూనా--6తోపాటు నిర్ణీత ప్రకటన పత్రాన్ని అందజేయవచ్చని పేర్కొన్నారు.

ప్రజలు ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ కోరారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సవరణకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియపై సందేహాలు లేదా సమస్యలు ఉంటే దూరవాణి సంప్రదింపుల నమోదు సేవ, జాతీయ ఓటరు సేవల ఫిర్యాదుల అంతర్జాల వేదిక ద్వారా లేదా 1950 ఉచిత సహాయ సంఖ్యను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

- యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ అంకాలజిస్ట్ డాక్టర్ మల్లుపట్టు సుమంత్ కుమార్

**మీ వార్త ఆగస్టు 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**




క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండేవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఎటువంటి చెడు అలవాట్లు లేనివారికి కూడా వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ అంకాలజిస్ట్ డాక్టర్ మల్లుపట్టు సుమంత్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నందు క్యాన్సర్ వ్యాధికి మెమొగ్రామ్ వంటి వైద్య పరిక్షలు అందుబాటులో వున్నాయని చెప్పారు. బుధవారం సూర్యాపేట ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం హోటల్స్ లో తినడం వలన కూడ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. పెద్ద పెద్ద రెస్టారెంట్ లలో కూడ నిల్వ వుంచిన ఆహారపదార్ధలు వండుతున్నారని, వాటి వలన కూడ వ్యాధులు వస్తాయని చెప్పారు. మనం కూరగాయలు కొని వాటిని వేడినీటిలో కడిగి వండుకోవాలని సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే తినడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఆకస్మాత్తుగా బరువు తగ్గిపోవటము లేదా ఎక్కువగా నీరసంగా అనిపించడం, అలసట, ఎక్కువ నడవలేకపోవడం, శారీరక శ్రమ చేయలేకపోవటం కూడా క్యాన్సర్ లక్షణాలని ఆయన చెప్పారు. మహిళలు 45 సంవత్సరాలు దాటిన వారికి రొమ్ము క్యాన్సర్ లేదా సర్వైకల్ క్యాన్సర్ గాని వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు చిన్నపాటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పురుషుల్లో కూడా ఎక్కడైనా కణతులు ఏర్పడి అవి పెరుగుతున్నట్లయితే ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఆయన అన్నారు. ప్రారంభ దశలో అయితే చిన్న సర్జరీతో నయమవుతుందని అన్నారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ లో క్యాన్సర్ కు మెరుగైన చికిత్స లభిస్తుందని ఆయన చెప్పారు. ఏదైనా వ్యాధి నయం కాకుండా దీర్ఘకాలం పాటు వున్నట్లయితే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని అన్నారు. తాను ప్రతి రెండవ బుధవారం నాలుగవ బుధవారం సూర్యాపేటలో కనెక్ట్ డయాగ్నాటిక్ సెంటర్ లో అందుబాటులో ఉంటారని చెప్పారు.

# కృష్ణానాయక్ ఖబడ్దార్...
# ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆరోపణలు చేస్తే ఊరుకోం!

- ముందు మీ గతం చెప్పండి... ఆ తర్వాత ఎమ్మెల్యేపై మాట్లాడండి
- నిరాధార ఆరోపణలు చేస్తే రాజకీయంగా గట్టిగా ఎదుర్కొంటాం
- గిరిజనుల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం కాంగ్రెస్ నేతలు

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త**




వనపర్తి జిల్లా : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని, ప్రతి విమర్శకు ప్రజల ముందు వాస్తవాలతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. బుధవారం వనపర్తి డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు.ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి,గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే ముందు వాటికి ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ముందు మీ పాలనకు లెక్క చెప్పండి,పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చేసిన పనులు, ఖర్చు చేసిన నిధులపై ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఎస్టీ నిధులు ఏయే పనులకు కేటాయించారు? ఎంత మొత్తం ఖర్చు చేశారు? పూర్తయిన పనులెన్ని? అనే అంశాలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.రూ.60 లక్షల ఆరోపణలపై సమాధానం చెప్పాలి.లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో సర్పంచ్‌ల పేరుతో రూ.60 లక్షలు కాజేశారనే ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై కృష్ణానాయక్ ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఉంటే ప్రజల ముందు ఉంచాలని, లేకపోతే నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.కమీషన్ల రాజకీయాలు ఎవరివో ప్రజలకు తెలుసు,కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చిన రాజకీయాలు ఎవరు చేశారో ప్రజలకు తెలుసని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ పనులు, అభివృద్ధి నిధుల విషయంలో గతంలో జరిగిన వ్యవహారాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులపై ఉందన్నారు.ప్రస్తుత ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితం కావడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ప్రజలకు చేసిన అభివృద్ధి పనులపై మాట్లాడితే స్వాగతిస్తామని, వ్యక్తిగత ఆరోపణలకు మాత్రం గట్టిగా సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.

ప్రజలే అంతిమ నిర్ణేతలు,ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తే ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. రాజకీయంగా విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.గిరిజనుల అభివృద్ధిపై చర్చకు సిద్ధం,గిరిజనుల అభివృద్ధి, ఎస్టీ నిధుల వినియోగం, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలకంటే ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఇకపై కూడా నిరాధార ఆరోపణలు చేస్తే ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి వాస్తవాలు వివరిస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.సమావేశంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, అంకాయపల్లి తండా సర్పంచ్ ఆంజనేయులు నాయక్, వనపర్తి మండల అధ్యక్షుడు రవి నాయక్, చిగురుచెట్టు తండా మాజీ సర్పంచ్ రాధాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## సర్వాయిపేట, ఎసన్వాయిలో
# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం





**కోటపల్లి, ఆగస్టు 26 (మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని ఎసన్వాయి,సర్వాయిపేట గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇరు గ్రామాల సర్పంచ్‌లు అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ చర్యలను గ్రామస్తులు స్వాగతించారు.

ఈ సందర్భంగా సర్పంచ్‌లు, మరుపాక రజిత సుఖేందర్, గుగ్లోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు రేషన్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# నేతకాని హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి సంతోష్

**మంచిర్యాల, ఆగస్టు 26 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**



నేతకాని సమాజ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్న నేతకాని హక్కుల పోరాట సమితిలో కీలక నియామకం చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోటపల్లి మండలం ఆలగామ గ్రామానికి చెందిన కుమ్మరి సంతోష్ను సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్ నియమించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ నేతకాని సమాజం హక్కుల కోసం ముందుండి పోరాడుతానని స్పష్టం చేశారు. నేతకాని సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని, సమాజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని సంతోష్ తెలిపారు. తన నియామకం నేతకాని సమాజానికి మరింత బలమైన స్వరం అందించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## జాబితా 22 ఎ నుంచి
# అమీన్‌పూర్ భూములను తొలగించాలి

- 600 ఎకరాల భూములపై స్పష్టత ఇవ్వాలి..
- 29న భారీ నిరసన: తుమ్మల పాండురంగారెడ్డి..



**పటాన్ చేరు ఆగష్టు 26 మీ వార్త ప్రతినిధి :**

అమీన్‌పూర్ లో ని భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22ఏ జాబితాలో చేర్చిన భూముల విషయంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.అమీన్‌పూర్‌లోని హెచ్ఎండీఏ లేఅవుట్లు,భూములు సైతం 22ఏ జాబితాలో చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. 22ఏ జాబితాలో అమీన్‌పూర్ పరిధిలో దాదాపు 600 ఎకరాల భూమి ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు.ఈ సమస్యపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు ఈ నెల 29న అమీన్‌పూర్‌కు రానున్నారని తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. నవ్య సర్కిల్ వద్ద సుమారు 1,5000 మందితో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.భూముల సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఎంఆర్ఓ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రషీద్ కుటుంబంలో గృహప్రవేశం, హోఖిక కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



మీ వార్త ఆగస్టు 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు లయోలా స్కూల్ సమీపంలో కోడూరు మాజీ ఎంపీటీసీ రషీద్ గారి కుమారునికి నూతన గృహప్రవేశ కార్యక్రమం, అలాగే వారి మనవడి హోఖిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ అభిషేక్ రెడ్డి, దేశగాని పాపయ్య గౌడ్ తదితరులు హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రషీద్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది.ర

### మానాజీపేటలో అంగరంగ
## వైభవంగా బోనాల పండుగ



- అమ్మవారికి బోనాలతో ఆడబిడ్డల ప్రత్యేక పూజలు
- భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించిన మహిళలు
- గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోన్నారు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త

ఖిల్లా ఘనపూర్ : వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం మానాజీపేట గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడబిడ్డలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి, అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ, మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని ప్రత్యేక పూజలతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకోన్నారు , బోనాల పండుగ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఎలాంటి కష్టాలు, అనారోగ్యాలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనాలని అమ్మవారిని వేడుకున్నారు.పూర్వీకుల నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలను పాటిస్తూ బోనాల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. పండుగల ద్వారా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, ఆత్మీయత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యం,బోనాల పండుగలో యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామస్తులు అన్నారు.పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రవిప్రకాష్‌రెడ్డి, చంద్రకాంత్, సాగర్, రమేష్, వేణుగోపాల్, రాఘవేంద్ర, శేషయ్య, చంద్రీతో పాటు గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు...

# గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం
- రూ.200 కోట్లతో సేవాలాల్ మహారాజ్ స్మృతివనం...ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- గిరిజనుల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- వనపర్తిలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త





వనపర్తి జిల్లా : గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గిరిజన సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో బుధవారం వనపర్తి జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు తీజ్ మొలకలతో ఎమ్మెల్యేను సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బంజారా సంస్కృతికి ప్రతీక తీజ్,తీజ్ పండుగ బంజారా సమాజానికి అత్యంత పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తీజ్ సందర్భంగా మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో మొలకలను పెంచి పూజించడం బంజారా సంస్కృతిలో తరతరాలుగా వస్తున్న గొప్ప సంప్రదాయమన్నారు.
కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ తీజ్ వేడుకలను నిర్వహించడం బంజారా సమాజంలోని విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తీజ్ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని.. బంజారా సమాజ సంస్కృతి, సంప్రదాయం, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని మేఘారెడ్డి తెలిపారు.తరతరాలకు సంప్రదాయాలను అందించాలి.కాలానుగుణంగా మార్పులు వచ్చినప్పటికీ బంజారా సమాజం తమ మూలాలను, సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకూడదని ఎమ్మెల్యే సూచించారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.
ప్రత్యేకంగా యువత బంజారా సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకుని వాటిని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రతి తండాలో సేవాలాల్ ఆలయం,గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజన సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు.
అలాగే సేవాలాల్ మహారాజ్ స్మృతివనం ఏర్పాటుకు రూ.200 కోట్లతో ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గిరిజన సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.
వనపర్తిలో సేవాలాల్ విగ్రహం,వనపర్తి పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బంజారా సేవా సంఘం నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గిరిజన సమాజం ఆకాంక్షను నెరవేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అభివృద్ధి అంటే ఆత్మగౌరవాన్ని కాపాడటమే,గిరిజనుల అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి మాత్రమే కాదని ఎమ్మెల్యే అన్నారు. విద్య, ఉపాధి, మౌలిక వసతులతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే నిజమైన అభివృద్ధి అని స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల్లో విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.తీజ్ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా,వనపర్తి గడ్డపై బంజారా సంస్కృతికి ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గిరిజన సోదరసోదరీమణులతో కలిసి సంప్రదాయ పూజల్లో పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు, గిరిజన పెద్దలు, మహిళలు, యువతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

- వనపర్తిలో రాపిడో సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- 180 మంది రైడర్లతో సేవలకు శ్రీకారం
- ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- యువతకు స్వయం ఉపాధి...ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త






వనపర్తి జిల్లా : వనపర్తి పట్టణ ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సదుపాయాలు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రోజూ 40-45 వేల మంది ప్రయాణాలు,వనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం, మార్కెట్ తదితర అవసరాల కోసం పట్టణానికి వచ్చే ప్రజలకు తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరుకునేందుకు రాపిడో వంటి రవాణా సేవలు ఉపయోగపడతాయని తెలిపారు.పట్టణ పరిధి విస్తరిస్తున్న కొద్దీ ప్రజలకు వేగవంతమైన రవాణా అవసరం మరింత పెరుగుతోందని, ఈ నేపథ్యంలో అందుబాటులోకి వచ్చిన కొత్త సేవలు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు.
భద్రతలో రాజీ వద్దు,రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. రైడర్లకు అవసరమైన అనుమతులు, వాహనాలకు సంబంధించిన పత్రాలు, ఇతర నిబంధనలను పూర్తిగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రైడర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలకూ విస్తరించాలి,ప్రస్తుతం ప్రారంభమైన సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి పట్టణంతో పాటు ప్రజల అవసరం ఉన్న ప్రాంతాలకు సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు.ప్రజలకు సులభంగా, సురక్షితంగా, అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థ ఏర్పడితే పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు,రాపిడో సేవలతో ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు.ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా అందుబాటులో ఉన్న ఉపాధి మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడి పనిచేస్తే స్వయం ఉపాధి ద్వారా కూడా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.
ప్రజల అవసరాలే ప్రాధాన్యం,వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన రవాణా సౌకర్యాలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులోనూ కృషి చేస్తామని అన్నారు.వనపర్తి పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా కొత్త సేవలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. అయితే ప్రజలకు అందించే ప్రతి సేవలో నాణ్యత, భద్రత, నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎస్ఎల్ఎన్ రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి.కృష్ణ, ఏర్పుల రవి, పాల రవి, రఘు, మైనార్టీ నాయకులు రహీం, వక్ఫ్‌బోర్డు సభ్యులు, రఫీక్, సలీం, ఆర్‌టీఏ సభ్యులు జహంగీర్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం, ఇర్ఫాన్, జమీల్, ఆయూబ్‌ఖాన్, కైసర్ తదితరులు పాల్గొన్నారు...

# ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటా

- రొయ్యల శివన్న లేని లోటు తీరనిది
- కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలు చిరస్మరణీయం
- కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా
- వనపర్తి డీసీసీ చీఫ్ శివసేనరెడ్డి ఆత్మీయ నివాళి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త







వనపర్తి జిల్లా : పెద్దగూడెం గ్రామంలో అత్యంత ఆత్మీయుడు, సోదర సమానుడు, కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త రొయ్యల శివన్న మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వనపర్తి డీసీసీ చీఫ్ శివసేనరెడ్డి అన్నారు. శివన్న లేని లోటు పూడ్చలేనిదని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఎన్నటికీ మరువలేనని ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన రొయ్యల శివన్న దశదినకర్మ కార్యక్రమానికి శివసేనరెడ్డి హాజరయ్యారు. శివన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పార్టీకి నిబద్ధతతో పనిచేశారు.ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం రొయ్యల శివన్న ఎంతో నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుగ్గా వ్యవహరించేవారని తెలిపారు. కార్యకర్తగా పార్టీకి అందించిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం చిరస్మరణీయమని పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ మరచిపోదని అన్నారు. శివన్న కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటా...శివన్న కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని శివసేనరెడ్డి హామీ ఇచ్చారు. కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తనను సంప్రదించాలని, తన వంతు సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.శివన్నను కోల్పోవడం వ్యక్తిగతంగా నాకు ఎంతో బాధాకరం. ఆయన కుటుంబాన్ని ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదు. ఎల్లవేళలా అండగా ఉంటా' అని శివసేనరెడ్డి భరోసా కల్పించారు.ప్రజలతో ఆత్మీయ అనుబంధం,రొయ్యల శివన్న గ్రామ ప్రజలతో కలిసిమెలిసి ఉండేవారని, ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా వ్యవహరించేవారని నాయకులు గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తగా మాత్రమే కాకుండా గ్రామంలో అందరితో సన్నిహితంగా ఉండే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఆయన మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా పార్టీకి, ఆయనను అభిమానించే వారికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.శివన్న సేవలను గుర్తు చేసుకున్న నాయకులు, దశదినకర్మ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు శివన్నతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
శివన్న ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని శివసేనరెడ్డి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, కొండన్న, పుష్పలత, శివకుమార్, శేఖర్‌రెడ్డి, బుచ్చిబాబు, రొయ్యల రమేష్, నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు పాండు సాగర్, రోహిత్, అరవింద్ నాయక్, శివకుమార్ నాయుడు, ఆనంద్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకం







- ప్రేమ, కరుణ, దయ, సహనం...ఆయన బోధనల్లో మానవతా విలువలు
- శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించడమే ప్రవక్త సందేశం
- మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలి ఎమ్మెల్యే
- అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించేలా కృషి చేయాలి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త

వనపర్తి జిల్లా : ప్రవక్త మహమ్మద్ జీవితం, బోధనలు యావత్ మానవాళికి ఆదర్శప్రాయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రేమ, కరుణ, దయ, నిజాయితీ, సహనం, సోదరభావం వంటి గొప్ప మానవతా విలువలను ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న మహమ్మదీయ మసీదులో, అలాగే వనపర్తి 2వ వార్డు మసీదులో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.మానవత్వమే ప్రవక్త బోధనల సారాంశం, ప్రవక్త మహమ్మద్ సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ శాంతి, సామరస్యంతో జీవించాలని బోధించారని ఎమ్మెల్యే తెలిపారు. మనిషిని మనిషిగా గౌరవించడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదలకు సహాయం చేయడం, సోదరభావాన్ని పెంపొందించడం వంటి విలువలు ఆయన బోధనల్లో ముఖ్యమైనవని అన్నారు.సమాజంలో ప్రేమ, కరుణ, దయ వంటి మానవతా విలువలు పెంపొందితే ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని సూచించారు.శాంతి, సామరస్యానికి





ప్రతీకగా మిలాద్ ఉన్ నబీ,మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ మానవత్వంతో మెలగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని, పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో నిజమైన శాంతి నెలకొంటుందని తెలిపారు.వనపర్తి ఐక్యతకు ప్రతీక కావాలి,వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తూ ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పండుగలు ప్రజలను మరింత దగ్గర చేయాలని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించాలన్నారు.ప్రతి పండుగను ఆనందంతో, సోదరభావంతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మంచి వాతావరణాన్ని నెలకొల్పవచ్చని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర విశ్వాసం మరింత పెరగాలని ఆకాంక్షించారు.ప్రవక్త సందేశాలను ఆచరించాలి,ప్రవక్త మహమ్మద్ బోధనలు కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా మానవతా విలువలను ప్రతిబింబించే సందేశాలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రేమ, దయ, సహనం, పేదల పట్ల ఆదరణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాలను నింపాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాల్లో వనపర్తి పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎస్ఎల్ఎన్ రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి.కృష్ణ, ఏర్పుల రవి, పాల రవి, రఘు, మైనార్టీ నాయకులు రహీం, వక్ఫ్‌బోర్డు సభ్యులు, రఫీక్, సలీం, ఆర్‌టీఏ సభ్యులు జహంగీర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అబ్రార్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం, ఇర్ఫాన్, జమీల్, ఆయూబ్‌ఖాన్, కైసర్ తదితరులు పాల్గొన్నారు...

# పాలిటెక్నిక్ పయనమెటు

- జిఓ 97పై విద్యార్థుల్లో ఆందోళన.. మూడేళ్ల డిప్లొమాకు భరోసా ఏది
- సంస్కరణల మాట సరే... డిప్లొమా భవిష్యత్తుపై సందిగ్ధత ఎందుకు
- మా డిప్లొమా భవిష్యత్తు ఏమిటి
- ఈసెట్ ...లేటరల్ ఎంట్రీ కొనసాగుతుందా
- ప్రభుత్వ హామీలు లిఖితపూర్వకంగా ఇవ్వాలి
- ఉద్యోగ అర్హతలపై స్పష్టత ఏది
- విద్యార్థి భవిష్యత్తుపై అనిశ్చితి వద్దు
- సంస్కరణలు కావాలి...కానీ విద్యార్థి భవిష్యత్తును పణంగా పెట్టి కాదు
- జి. అజయ్‌కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త






పదో తరగతి మార్కుల జాబితా చేతిలోకి రాగానే ఓ పేద తండ్రి కళ్లలో కనిపించే కల ఒక్కటే.. "నా కొడుకు/కూతురు త్వరగా తన కాళ్లపై తాను నిలబడాలి." అందుకే ఇంజినీరింగ్ కంటే ముందుగా పాలిటెక్నిక్ వైపు చూస్తాడు. మూడేళ్లలో డిప్లొమా.. ఆ తర్వాత ఉద్యోగం.. ఉన్నత చదువులు చదవాలనుకుంటే ఈసెట్ ద్వారా బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ.ఇలా ఎన్నో కుటుంబాలకు పాలిటెక్నిక్ ఒక విద్యా మార్గమే కాదు. భవిష్యత్తుకు భరోసా.అయితే ఇప్పుడు అదే మార్గంపై అనిశ్చితి నీడలు కమ్ముకున్నాయన్న ఆందోళన విద్యార్థుల్లో కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జులై 3న జారీ చేసిన జిఓ 97 చుట్టూ నెలకొన్న వివాదమే ఇందుకు కారణం.అసలు ఏం జరిగింది,ప్రభుత్వం కార్మిక శాఖను శక్తి గా మార్చడం, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వంటి చర్యలు చేపట్టింది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచడం, ఆధునిక సాంకేతికతను విద్యలోకి తీసుకురావడం, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలు ఇందులో ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది.లక్ష్యం మంచిదే. కానీ ఏ సంస్కరణ అయినా దాని అమలు తీరుతోనే ప్రజల విశ్వాసాన్ని పొందుతుంది. ఇక్కడే విద్యార్థుల సందేహాలు మొదలయ్యాయి.మా డిప్లొమా భవిష్యత్తు ఏమిటి,గత కొంతకాలంగా విద్యార్థుల నుంచి వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే.మా డిప్లొమా భవిష్యత్తు ఏమిటి,మూడేళ్ల చదువు విలువ ఏమవుతుంది.డిప్లొమా విద్యకు ఉన్న ప్రత్యేకత, దాని అర్హతలకు ఉన్న గుర్తింపు కొనసాగుతుందా. భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో దాని ప్రాధాన్యం ఎలా ఉంటుంది.అనే ప్రశ్నలు విద్యార్థుల్లో నెలకొన్నాయి.ఐటిఐ , పాలిటెక్నిక్ రెండూ నైపుణ్య విద్యకు సంబంధించినవే అయినప్పటికీ. వాటి కాలవ్యవధి, పాఠ్యాంశాలు, శిక్షణ విధానం, విద్యా స్థాయి భిన్నం. అందువల్ల డిప్లొమా విద్య ప్రత్యేకతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.బీటెక్ కల ఏమవుతుంది...డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ద్వారా బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ ఒక ముఖ్యమైన అవకాశంగా ఉంది. ఆ మార్గం కొనసాగుతుందా. కొనసాగితే ఎలాంటి నిబంధనలతో ఉంటుంది. అనే అంశంపై స్పష్టత కావాలని విద్యార్థులు కోరుతున్నారు.మూడేళ్ల డిప్లొమా చదివి ఆ తర్వాత ఉన్నత విద్య వైపు వెళ్లే విద్యార్థికి ఈసెట్ కేవలం ఒక పరీక్ష కాదు.భవిష్యత్తుకు మరో తలుపు.ఆ తలుపు మూసుకుపోకుండా ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఉద్యోగ అర్హతల సంగతేంటి,డిప్లొమా అర్హతతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఇకపై ఈ అర్హతల పరిస్థితి ఏమిటి, సాంకేతిక విద్యకు సంబంధించిన గుర్తింపులు, నియామకాల్లో అర్హతలు, ఉన్నత విద్యకు అవకాశాలు యథాతథంగా ఉంటాయా.అనే సందేహాలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఇటీవల విద్యార్థులు ప్రజాప్రతినిధులను నిలదీస్తూ ఇదే ప్రశ్న అడుగుతున్నారు.సార్.. మా చదువు నిరుపయోగం కాదని స్పష్టంగా చెప్పండి.ఇది రాజకీయ ప్రశ్న కాదు.ఇది ఒక విద్యార్థి భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న. ప్రభుత్వం ఏమంటోంది...?ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలు భరోసాలు వినిపించాయి. ఈసెట్ , లేటరల్ ఎంట్రీ కొనసాగుతాయని, ఫీజులు పెరగవని, విద్యార్థులకు స్టైపెండ్ అందిస్తామని, పాలిటెక్నిక్ కళాశాలలను భారీగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు....

## ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

**వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




**వనపర్తి :** ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుంటారని, వారికి తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు కూడా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అన్ని అనుమతులు మరియు అవసరమైన పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు విశ్వసనీయమైన రవాణా సదుపాయాన్ని అందించాలని అన్నారు.రాపిడో సేవల ప్రారంభంతో పట్టణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు తెలిపారు.ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు.

## కల్వర్టు ఎత్తు పెంచేందుకు
# సత్వరమే పనులు చేపట్టాలి

- కాశీంనగర్ తండా వద్ద ప్రమాదాల నివారణకు మంత్రి జూపల్లి ఆదేశం
- తక్కువ ఎత్తున్న రక్షణ గోడలతో ప్రమాదాలు... వెంటనే చర్యలు
- వారం రోజుల్లో ఏటీఆర్ సమర్పించాలి
- భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా కల్వర్టు గోడల ఎత్తు పెంచాలి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త



వనపర్తి జిల్లా : రేమద్దుల--వనపర్తి పంచాయతీరాజ్ రహదారిపై కాశీంనగర్ తండా సమీపంలోని కేఎల్ఐ డీ--8 కాల్వపై ఉన్న కల్వర్టు వద్ద ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.కల్వర్టుకు ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడలు తక్కువ ఎత్తులో ఉండటంతో వాహనదారులకు, ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని మంత్రి దృష్టికి వచ్చింది.
ఇటీవల ఈ ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం కూడా సంభవించిందని తెలుసుకున్న మంత్రి విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు.ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు, కల్వర్టుకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడల ఎత్తును భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పెంచాలని మంత్రి జూపల్లి వనపర్తి జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈఈని ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వాహనదారులకు కల్వర్టు ప్రాంతం స్పష్టంగా కనిపించేలా అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు ప్రారంభించాలి.సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఎలాంటి జాప్యం లేకుండా రక్షణ గోడల ఎత్తు పెంచే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర పరిస్థితులను కొనసాగిస్తూ పనుల్లో జాప్యం చేయడం సరికాదని స్పష్టం చేశారు.
ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో ఏటీఆర్ ఇవ్వాలి,కల్వర్టు వద్ద చేపట్టిన చర్యలు, పనుల పురోగతిపై వారం రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్) సమర్పించాలని పంచాయతీరాజ్ శాఖ ఈఈని మంత్రి జూపల్లి ఆదేశించారు.ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి సూచించారు.ప్రయాణికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం,రేమద్దుల--వనపర్తి రహదారిపై నిత్యం ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో కల్వర్టు వద్ద భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని మంత్రి పేర్కొన్నారు. రహదారులు, కల్వర్టులు ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేలా ఉండాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల జరిగిన ప్రమాదాల నేపథ్యంలో కల్వర్టు రక్షణ గోడల ఎత్తు పెంపు పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు...

## జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**కమాన్ పూర్** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్రిలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి-2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యథా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం

**కమాన్ పూర్** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిత్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఆరుగురు స్పాట్ డెడ్

**హైదరాబాద్ :** హైదరాబాద్- విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్- విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు రైట్ యాక్సిడెంట్ కాకా.. ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఖైదీతో మహిళా అధికారి న్యూడ్ కాల్....

**బెంగళూరు :** కర్ణాటకలో ఓ మహిళా పోలీస్ అధికారికి సంబంధించిన వీడియో కాల్ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. బెళగావిలోని హిండాల్గా సెంట్రల్ జైలులో ఉన్న వ్యక్తితో ఆమె వాట్సాప్ వీడియో కాల్‌లో మాట్లాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వీడియోలో అధికారి అభ్యంతరకర రీతిలో కనిపించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వీడియో వైరల్ కావడంతో పోలీసు శాఖలోనూ చర్చనీయాంశంగా మారింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ మహిళా అధికారి బెంగళూరులోని కబ్బన్ పార్క్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తనకు సంబంధించిన వీడియోను కొందరు వ్యక్తులు రికార్డు చేసి, ఇతరులకు పంపించారని ఆమె ఆరోపించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. ఈ ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వైరల్ అయిన క్లిప్‌లో మహిళా పోలీస్ అధికారి యూనిఫాంలో కనిపించినట్లు, అనంతరం అభ్యంతరకర స్థితిలో ఉన్న దృశ్యాలు ఉన్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వీడియో ఎప్పుడు, ఎలా రికార్డు అయింది? దాన్ని ఎవరు బయటకు పంపించారు? ఖైదీ వద్దకు మొబైల్ ఫోన్ ఎలా చేరింది? వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. అందువల్ల సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి వాదనను వాస్తవంగా పరిగణించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. లో కర్ణాటక జైళ్లలో ఖైదీలకు మొబైల్ ఫోన్లు, ఇతర నిషేధిత వస్తువులు ఎలా అందుతున్నాయనే అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇటీవలే బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో తనిఖీలు నిర్వహించగా మొబైల్ ఫోన్ సహా నిషేధిత వస్తువులు బయటపడిన విషయం తెలిసిందే. జైళ్లలో అక్రమ కార్యకలాపాలను సహించబోమని హోంమంత్రి ప్రియాంక్ ఖర్గే హెచ్చరించారు. ఖైదీ హైప్రొఫైల్ వ్యక్తి అయినా, సాధారణ ఖైదీ అయినా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఖర్గే స్పష్టం చేశారు. జైళ్లలో నిషేధిత పరికరాలకు అవకాశం కల్పించే అధికారులు, సిబ్బందిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అవసరమైతే నేరం రుజువైన అధికారులను ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం ఉందని చెప్పారు. ఇదిలా ఉండగా, మహిళా పోలీస్ అధికారికి సంబంధించిన ఈ వీడియో ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తు తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది. వీడియో నిజమైనదేనా, దాని పూర్తి నేపథ్యం ఏమిటి, దాన్ని ఎవరు రికార్డు చేసి వైరల్ చేశారు, జైలులోని నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించారా అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన పోలీసు శాఖ ప్రతిష్ఠ, జైలు భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.

## గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం



**వనపర్తి** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో బుధవారం వనపర్తి జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి గారు పాల్గొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా గిరిజన యువతులు తీజ్ మొలకలతో ఎమ్మెల్యే గారిని సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తీజ్ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో మొలకలను పెంచి, వాటిని పూజించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు. తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారుతరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషిగిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజన సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ స్మృతివనం ఏర్పాటుకు రూ. 200 కోట్లతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గిరిజన సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శన మని ఎమ్మెల్యే అన్నారు. గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. వనపర్తిలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం వనపర్తి పట్టణంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి ని కోరారుదీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, గిరిజన సమాజం ఆకాంక్షను నెరవేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనుల అభివృద్ధి, విద్య, ఉపాధి, మౌలిక వసతులతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "గిరిజనుల అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి మాత్రమే కాదు... వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం కాపాడుతూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే నిజమైన అభివృద్ధి" అని మేఘారెడ్డి అన్నారు. వనపర్తి గడ్డపై బంజారా సంస్కృతికి ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, గిరిజన సోదరసోదరీమణులతో కలిసి వారి సంప్రదాయ పూజల్లో పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

# కాంగ్రెస్ పోలీస్‌స్టేషన్'గా మార్చుకోండి

- రేవల్లి పోలీసుల తీరుపై మాజీ జడ్పీటీసీ భీమయ్య ఫైర్
- సామాన్యుల పట్ల ఒకలా...అధికార పార్టీ నేతల విషయంలో మరోలా...?
- కుటుంబ వ్యవహారాలను ప్రెస్‌నోట్ చేస్తారా...?
- తీవ్ర కేసుల వివరాలు దాచిపెట్టి...కుటుంబ గొడవలను ప్రచారం చేస్తారా...?
- పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలి
- ఎస్సైపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారంటూ ఆరోపణ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 మీ వార్త


రేవల్లి: రేవల్లి పోలీసుల తీరుపై మాజీ జడ్పీటీసీ భీమయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల విషయంలో ఒక విధంగా, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల విషయంలో మరో విధంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. ఈ మేరకు ఆగస్టు 18న రేవల్లి ఎస్సైకి ఆయన రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు.

**కాంగ్రెస్ రేవల్లి పోలీస్‌స్టేషన్'గా మార్చుకోండి...!**

రేవల్లి పోలీస్‌స్టేషన్ ప్రజల కోసం కాకుండా అధికార కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నట్లుగా ఉందని భీమయ్య విమర్శించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పోలీస్‌స్టేషన్ బోర్డును 'కాంగ్రెస్ రేవల్లి పోలీస్‌స్టేషన్'గా మార్చుకుంటే బాగుంటుంది అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. పోలీసులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ప్రజలకు సమానంగా న్యాయం అందించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని ఆయన పేర్కొన్నారు.

**కుటుంబ గొడవలను బహిర్గతం చేయడం ఎందుకు...?**





భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న వ్యక్తిగత గొడవకు సంబంధించిన వివరాలను పోలీసుల ప్రెస్‌నోట్ ద్వారా బహిర్గతం చేయడంపై భీమయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవహారాలను బహిరంగంగా ప్రచారం చేయడం వల్ల సంబంధిత కుటుంబం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత కుటుంబ సమస్యలను బహిర్గతం చేయడం పోలీసుల బాధ్యతా అంటూ ప్రశ్నించారు. పోలీసులు చట్టపరమైన పరిధిలో వ్యవహరించాల్సిందే తప్ప, ఒక కుటుంబం పరువు, గోప్యతకు భంగం కలిగేలా వ్యవహరించకూడదని అన్నారు.

**తీవ్ర కేసుల వివరాలు ఎందుకు వెల్లడించరు...?**

అదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై నమోదైనట్లు పేర్కొంటున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వివరాలను మీడియాకు వెల్లడించకుండా ఎందుకు దాచిపెట్టారని భీమయ్య ప్రశ్నించారు. ఒకవైపు కుటుంబ సమస్యలకు సంబంధించిన వివరాలను ప్రెస్‌నోట్ ద్వారా వెల్లడిస్తూ,మరోవైపు తీవ్రమైన కేసుల వివరాలను బయటకు రాకుండా చూడటం ఎందుకని నిలదీశారు. పోలీసుల వ్యవహారశైలిపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు.

**జర్నలిస్టుకే సమాధానం చెప్పకపోతే...సామాన్యుల పరిస్థితి...?**

ఈ వ్యవహారంపై వివరణ కోరేందుకు ఓ సీనియర్ జర్నలిస్ట్ ఫోన్ చేయగా ఎస్సై సరిగా స్పందించకుండా ఫోన్ కట్ చేశారని భీమయ్య ఆరోపించారు. ఒక జర్నలిస్టు ఫోన్ చేస్తేనే ఇలా వ్యవహరిస్తే. సామాన్య ప్రజలు తమ సమస్యలపై పోలీసులను ఆశ్రయించి నప్పుడు వారి పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పోలీసు అధికారులు ఫిర్యాదుదారులు, మీడియా ప్రతినిధులతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి...**

రేవల్లి పోలీసుల వ్యవహారశైలిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టిసారించాలని మాజీ జడ్పీటీసీ భీమయ్య డిమాండ్ చేశారు. కుటుంబ వ్యవహారాలు, రాజకీయంగా సున్నితమైన కేసులు, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసులు వంటి అంశాల్లో చట్ట ప్రకారం సమానంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులపై వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని కాపాడేలా పోలీసు శాఖ పారదర్శకంగా వ్యవహరించాలి అని ఆయన అన్నారు. అయితే భీమయ్య చేసిన ఆరోపణలపై రేవల్లి పోలీసులు లేదా సంబంధిత అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది. పోలీసుల వివరణ అనంతరం ఆరోపణలకు సంబంధించి వాస్తవ పరిస్థితులు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది...

# కొండాపై వేటు సాధ్యమేనా



**హైదరాబాద్, వరంగల్ :** తెలంగాణ కాంగ్రెస్ రాజకీయంలో దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబం వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గం మధ్య సాగుతున్న అంతర్గత సమరం ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేయడం, రాబోయే ఎన్నికల్లో పరకాల సీటుపై సీఎం చేసిన వ్యాఖ్యలను సవాలు చేస్తూ విమర్శలు గుప్పించడంతో మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ పరిణామంతో కాంగ్రెస్ అధిష్టానం ఇక ఎంతమాత్రం సహించే ప్రసక్తే లేదనే స్పష్టమైన సంకేతాలను పంపింది. ఆమె తనకేం సంబంధం లేదని సమాచారం పంపినా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కొండా కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన మాజీ ఓఎస్డీ ఎన్. సుమంత్ చుట్టూ చట్టపరమైన ఉచ్చు వేగంగా బిగుస్తుండటం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. గతంలో డెక్కన్ సిమెంట్స్ ప్రతినిధులను బెదిరించిన వ్యవహారంలో ఓఎస్డీ పదవి నుంచి తొలగించబడిన సుమంత్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఃబౌ సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. సుస్మితా పటేల్ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే పాత ఘటనపై పోలీసులు ఇంత వేగంగా స్పందించి కేసు నమోదు చేయడం వెనుక, కొండా నెట్‌వర్క్‌ను చట్టపరంగా ఇరకాటంలో పడేసే పక్కా వ్యూహం ఉందనే ప్రచారం బలపడుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ , ఇతర జిల్లాలకు చెందిన సుమారు 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని బహిరంగంగా డిమాండ్ చేయడం కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలకు అద్దం పడుతోంది. డిసిప్లినరీ కమిటీ ద్వారా నోటీసు ఇచ్చి వివరణ కోరడం, అదే సమయంలో పోలీసు యంత్రాంగం ద్వారా అవినీతి, అక్రమ సెటిల్‌మెంట్ల ఆరోపణలపై లీగల్ విచారణ వేగవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ అగ్రనాయకత్వం డబుల్ స్ట్రోక్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వరుస పరిణామాలు కేవలం వ్యక్తగత విభేదాలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఆధిపత్య పోరును ప్రతిబింబిస్తున్నాయి. గతంలో సినీ ప్రముఖుల విడాకులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఇతర మంత్రి సహచరులతో ఏర్పడిన వైరుధ్యాలు, ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రిపైనే కూతురితో ఘాటు వ్యాఖ్యలు చేయించడం వంటి వరుస తప్పులు కొండా సురేఖ పొలిటికల్ గ్రాఫ్‌ను దెబ్బతీశాయి. దీంతో ఆమె బిసి వర్గానికి చెందిన నాయకురాలనే వెసులుబాటును కూడా అధిష్టానం ఈసారి పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వరంగల్ రాజకీయాల్లో కొండా దంపతులకు స్వయంకృత ప్రతిపత్తి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి అధిష్టానం పూర్తి అండదండలు ఉండటంతో ఈసారి కొండా కుటుంబానికి తప్పించుకునే మార్గాలు మూసుకుపోతున్నాయి. పొలిటికల్‌గా షోకాజ్ నోటీసులు, లీగల్‌గా ఓఎస్డీ సుమంత్‌పై కేసులు, పార్టీపరంగా ఎమ్మెల్యేల వ్యతిరేకత? ఈ మూడు వైపుల నుంచి వస్తున్న ఒత్తిడితో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసే దాకా లేదా రాజీనామా చేయించే దాకా ఈ 'ఆట' ఆగదనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి

### బీసీ కార్డు కాపాడుతుందా

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబ వ్యవహార శైలిపై మొదలైన వివాదం ఇప్పుడు అత్యంత సున్నితమైన సామాజిక, బీసీ సమీకరణాల మలుపు తీసుకుంది. తన కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ కేటాయింపులపై చేసిన ఆరోపణల తర్వాత, తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సురేఖ.. తనకు ఉన్న ఏకైక , బలమైన బీసీ కార్డ్ ను బయటకు తీశారు. క్యాబినెట్‌లోని సీనియర్ బీసీ మహిళా మంత్రిగా ఉన్న తనపై 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి దాడి చేయించడాన్ని బీసీల వేధింపుగా చిత్రీకరించే ప్రయత్నం సురేఖ చేస్తున్నారు. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సురేఖ అంటున్నారు. అంతటితో ఆగకుండా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ జెండా మోసిన తమ కుటుంబాన్ని, ఓట్ల శాతం ఎక్కువగా ఉన్న బీసీ వర్గాన్ని తగ్గించేందుకే ఈ కుట్ర జరుగుతోందనే సంకేతాలను కేడర్‌లోకి పంపేలా ఈ వ్యూహం ఉంది. పిల్లలు చేసిన వ్యాఖ్యలకు తల్లిగా నన్ను టార్గెట్ చేయడం బీసీ నాయకత్వాన్ని అణచివేసే కుట్రలో భాగమే అన్న సంకేతాలు ఇవ్వడమే కొండా దంపతుల వ్యూహంగా కనిపిస్తోంది. ఈ బీసీ సెంటిమెంట్ అస్త్రం కొండా సురేఖను పదవి నుంచి కాపాడగలదా అంటే.. ప్రస్తుతానికి అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈసారి కొండా సురేఖను కాపాడే పరిస్థితి లేదు, సీఎంపై వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయి అని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడే ఈ రకమైన తీవ్రమైన వ్యాఖ్య చేయడం ద్వారా, అధిష్టానం ఇప్పటికే కొండా సురేఖ విషయంలో ఒక కఠినమైన నిర్ణయానికి వచ్చిందని స్పష్టమవుతోంది. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదాన్ని కేవలం వ్యక్తిగత విమర్శగా చూడకుండా పార్టీ క్రమశిక్షణ సమస్యగా మార్చడంలో విజయవంతమయ్యారు. ప్రెస్మీట్‌లో ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు . పార్టీ నిర్ణయమే ఫైనల్ అన్నారు. రేవంత్ సోదరుడి భూములపై సుస్మిత నేరుగా దాడి చేయడం వల్ల, సురేఖకు కేబినెట్‌లో కొనసాగే అర్హత లేదని రేవంత్ అనుకూల ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రెస్మీట్ పెట్టారు. పైగా, కాంగ్రెస్ హైకమాండ్ , ఏఐసీసీ కూడా ప్రభుత్వం సుస్థిరంగా సాగాలంటే సీఎం ప్రాధాన్యతకే మొగ్గు చూపుతాయని చెప్పాల్సిన పని లేదు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమీకరణాలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీల ప్రాతినిధ్యం, సమాన అవకాశాలను కాపాడటానికి మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికే పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. అందువల్ల సురేఖను కేబినెట్ నుంచి తప్పించినా, అది కాంగ్రెస్ మొత్తం బీసీలకు వ్యతిరేకం అనే ముద్ర పడకుండా అధిష్టానం కవర్ చేసుకోగలదు. కొండా సురేఖ బీసీ కార్డును ఎంత గట్టిగా పట్టుకున్నప్పటికీ, పార్టీ డిసిప్లినరీ కమిటీ తుది నివేదిక వచ్చాక ఏఐసిసి ఇచ్చే ఆదేశాలే ఆమె రాజకీయాన్ని తేలుస్తాయి. కొండా సురేఖకు మిగిలిన ఏకైక మార్గం.. తన కుమార్తె వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తూ, పీసీసీ, సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడం లేదా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండటం. లేనిపక్షంలో, బీసీ సెంటిమెంట్ ఎంత పండించినప్పటికీ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకత్వం ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించి, పార్టీపరంగా సైడ్ చేయడమే తదుపరి పరిణామంగా మారబోతోం

## మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం.

### ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు



**హ్వాళగుంద :** మహ్మద్ ప్రవక్త బోధనలు సర్వమానవాళికి అనుసరణీయమని పలువురు వక్తులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహ్మద్ ప్రవర్త పుట్టిన రోజైన మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాజనగర్,శాలి మసీదు నుంచి పెద్దలు,యువకులు, చిన్నారులు కలిసి కట్టుగా పురవీధుల్లో ఉరిగింపు వెళ్లి ఈద్గా వద్దకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త దాతృత్వం,కరుణ ధార్మిక చింతన సర్వమానవాళి ఐక్యమత్యాని ఆకాంక్షించారని చెప్పారు. మానవాళి ధర్మమార్గంలో,సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రభోధించారన్నారు. అనంతరం ఒకరినొకరు మిలాద్ ఉన్ నబి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం

ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' ( తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డాయ్‌రా

కరీనాకపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'డాయ్‌రా'. మేఘనా గుల్జార్ దర్శకురాలు. ఈ నెల 31న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భిన్న ధృవాల్లాంటి ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ ఓ కేసు పరిశోధనలో ఎదుర్కొన్న సవాళ్లు, నేరాన్ని వారిద్దరు చూసే దృష్టికోణం నేపథ్యంలో కథ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని, ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతిలాల్ గాడా పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# టైటిల్ తెలిసేది ఆరోజే!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి రా కార్తీక్ దర్శకుడు. నిన్నేపెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జునకు జోడీగా నటించిన టబూ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. నాగార్జున పుట్టినరోజైన ఆగస్ట్ 29న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు బుధవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అభిమానులు పండుగ చేసుకునేలా అద్భుతమైన టైటిల్‌ని ఈ సినిమాకు నిర్ణయించినట్టు వారు చెప్పారు. ఈ టైటిల్ గ్లింప్స్‌లోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు కూడా వెల్లడికానున్నాయని వారు పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# నా లైఫ్‌లో అదే రోమాంచకం



'ఈ సినిమా నేను చూశాను. చాలా బావుంది. హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి పాత్రలో నటించి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల పాత్రలు చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్కనుంచి వీళ్లను చూస్తున్నట్టు అనిపిస్తుంది. కథ విన్నప్పుడు ఎంతగా నవ్వానో, చూస్తున్నప్పుడు అంతకంటే ఎక్కువగా నవ్వాను. మా భద్రకాళి పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రాలన్నింటికీ సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్లే వచ్చాయి. రాబోతున్న 'స్పిరిట్'కి కూడా 'ఏ' సరిఫికెట్టే వస్తుంది. కానీ ఈ సినిమా వల్ల మా సంస్థకు తొలిసారి క్లీన్ యు/ఏ సర్టిఫికెట్ రానున్నది. సినిమా అంతా ఓ ఫ్లోలో కామెడీతో వెళ్తుంది. ఫ్యామిలీస్‌తో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. నా లైఫ్‌లో 'రోమాంచకం' అంటే ప్రభాస్ అన్నతో సినిమా చేయడమే' అని అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా అన్నారు. ఆయన సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్‌రెడ్డి వంగా మాట్లాడారు. ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారని కథానాయిక అనంతిక సనిల్‌కుమార్ అన్నారు. భద్రకాళీ పిక్చర్స్‌లో రానున్న ఫన్ అండ్ క్యూట్ ఎంటర్‌టైనర్ ఇదని హీరో సుమంత్ ప్రభాస్ నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీవోపీ పవన్ పప్పుల, సంగీత దర్శకుడు వాసుకి వైభవ్, కాస్ట్యూమ్ డిజైనర్ సంకీర్తన కూడా మాట్లాడారు.

# కర్ణాటక సంగీతం నేపథ్యంలో

ప్రకాష్‌రాజ్, మేక శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లగుసాని, సుష్మితశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను సుస్మిత కొణిదెల నిర్మించారు. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎనిమిది ఎపిసోడ్‌లలో మ్యూజికల్ డ్రామాగా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. కర్ణాటక సంగీత సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, సంఘర్షణ నేపథ్యంలో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దామని మేకర్స్ తెలిపారు. తాను ఈ సినిమాలో కర్ణాటక సంగీత పండితుడు శాస్త్రి పాత్రలో కనిపిస్తానని, సంగీతం ప్రజలను ఎలా ఏకం చేస్తుందో తెలిపే అంశాన్ని ఈ సిరీస్‌లో అద్భుతంగా చూపించారని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆర్టిస్టులంతా ఈ కథకు ప్రాణం పోశారని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512